Regd No. M, 3813

విశేష సంచిక

To Let

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౫ స్వభాను కార్తీక శు. ౧౧ ౧౩౫౩ ఫ సోమవారము ● సంచిక ౫౦

రష్యాలో అయిదు రంగాలలో తీవ్ర యుద్ధము

అనేకచోట్లలో జర్మను సేనలచుట్టు ముట్టడి

ఇటలీ

ఇటలీలో పడమటి రంగంలో అమెరికావారి సేనలు రోంనగరంమీదికి యాత్రచేయుచు వాయి యాయిలాటినా, నేపిల్సునుండి రోంనగరానికి పోవు రైలుబాటలోనుండు స్పారానైస్, ఫాగియా నుండి రోంనగరానికిపోవు రైలుబాటలోనుండు బోయియానో, రియార్డో, సీటావైరానో అనుచోట్ల ను ఆక్రమించినవి. పిమ్మటఅవి పశ్చిమముఖముగా పోయి రైలానో, అనేకములైనబాటలకూడలియగు టియానో, కార్టాలూపో, సోలోను, కాసానో వా అనుచోట్లను వశపరచుకొని, రోంనగరానికి ఇటలీతూర్పుభాగమందు సముద్రతీరమునుండి పోవు బాటలకడ్డముగా జర్మనులు పెట్టిన అడ్డంకులనన్ని టిని తొలగించివేసినవి. పిమ్మట మాంట్ సాక్రో ను అనుకొండపై జర్మనుసేనలస్థానములను, కార్టో నియాను, మాసిక్లోకొండలశ్రేణిని, కాస్టెల్ పెట్రో సోను, వెనాఫ్రోను, హాల్లైకూపాను ఆక్రమించినవి.

ఇటలీదేశపుమధ్యరంగంలో బ్రిటిషువారి సేన లు వించియా చూరోనువాటి కాంపోబియాలోను ఆక్రమించి ట్రిగ్నోనదినిఅక్కడక్కడ దాటి, జర్మ ను సేన ఏర్పరచుకొనియుండిన దుర్గశ్రేణులను ధ్వంస ము చేసినవి.

ఇటలీతూర్పురంగంలో బ్రిటిషువారి సేనలు ఓరాటినోనుండిముందుకుపోయి, ఇఫరోన్నదిగట్టున నుండి జర్మనుసేనలనుకొట్టి; ట్రిగ్నోనది పడమటి గట్టుననుండు జర్మనుసేనలస్థావరములనుఆక్రమించి, అక్కడికిదక్షిణమున కొద్దిమైళ్ళ దూరములోనుండే ఒక రోడ్డుప్రక్కనుండు ట్యూసెటోనుపట్టుకొనినవి. సాన్ ఫెలీసా, సాన్ మాసిమోఅను రెండుగ్రామా లనుకూడ ఆధీనపరచుకొనినవి. ఒక్కచోట మా త్రము బ్రిటిషుసేనలు కొద్దిగా వెనుకకు మరలవలసి వచ్చినను, దానివల్లవారలకు ట్రిగ్నోనదిని దాటుటకు గలసౌకర్యాలు చెడిపోలేదు. బ్రిటిషు సేనలుపిమ్మ ట న్యూబార్చాలో జర్మనుసేనలు ఏర్పరచుకొని యుండినరక్షస్థానములను భేదించి. మాసికోకొండల శ్రేణినిదాటిపోయి రోంనగరానికి ఆగ్నేయములో ౨౦మైళ్ళ గేటాను సమీపించినవి. సాన్ సాల్వో, కార్పైనోనీఅనుచోట్లకూడ బ్రిటిషువారి సేనలకు వశములైనవి.

ఇప్పుడు జర్మనుసేనలు గారిగ్లియానో నదియొ క్క ఉత్తరపుగట్టున క్రొత్త దుర్గశ్రేణులను నిర్మించు చున్నారు.

రోంనగరమును పట్టుకొనుటయందు ఇటలీలోని బ్రిటిషుమిత్రమండలి సేనలకు సహాయముగా క్రొత్త సేనలు అధికముగా రప్పించబడుచున్నవి.

రష్యా

రష్యాలో మొత్తము ఇప్పుడు౨౦౦మైళ్ళపొడవున అయిదు ముఖ్యమైనరంగాలలో యుద్ధముజరుగు చున్నది. తెల్లరష్యాలో గోమెల్ కు పడమటను నైఋతిదిశలోను రష్యనుసేనలు పోలెండుసరిహ ద్దువైపుపోవుచు దానికి ౬౦మైళ్ళదూరములోనున్న వి. యుక్రెయినుప్రధాననగరమగు కీవునగరము వద్ద ఉత్తరమునుండివచ్చుచున్నరష్యనుసేన ఆనగర ము లో ప్రవేశించుటకై పోరాడుచున్నది. డ్నీపర్ నదివంపులోనుండు జర్మను సేనలను రష్యను సేనలు ముట్టడిలో నిరికించుకొనుటకై యత్నించుచున్నవి. [illegible] నదిగట్టున [illegible] ముఖద్వారమునందు ఖేర్సన్ పట్టణము రష్యనుల పెద్దగుపానల దెబ్బ లుతగులునంతదూరములో నున్నది. క్రిమియాలో జర్మనుసేనలచుట్టును రష్యనుసేనలముట్టడి పూర్తి యైనది. నల్లసముద్రమందలి పెద్దఓడరేవు అగునో [illegible] ఖేర్సనో అనునదియు రష్య నుసేనలముట్టడిలో చిక్కుకొనునట్లున్నది. క్రిమియా గు, జాపారోషెంకాపోల్ అనుస్థానములయంద లి జర్మనుసేనలకున్ను రష్యనులముట్టడియే యే ర్పడియున్నది.

హోయిన ౧౦ దినాలలోను చలికాలములో సుమారిగ నాలుగు నెలలయుద్ధములో రష్యన్ సేన లు ౩౫౦౦౦ చదరపుమైళ్ళ రష్యన్ భూమిని జర్మనులనుండి పునరాక్రమించినట్లు రష్యాప్రభు త్వమువారు ప్రకటించినారు. జర్మన్ సేనల నుండి నాలుగుమంది మాత్రమే, [illegible] దక్షిణదిక్కు - ఇప్పుడు తెల్లరష్యానుండి జర్మనులను తరిమివేయు ట ప్రారంభమైనది.

ఇండియా

ఇండియాలో బెంగాలులో కాక్సుబజారుపై అక్టోబరు ౨౫ తేదీన జరిగినదాడిలో డెబ్బది సభ్యులకు అక్కడచాలాదెబ్బలు తగిలినట్లు బెంగాలు ప్రభుత్వమువారు ప్రకటించినారు.

పసిఫికు ప్రదేశము

పసిఫికుసముద్రంలో న్యూగినీలో ఫిన్షహాఫెన్ లో ఆస్ట్రేలియావారి సేనలు జపానీయసేనలను ఇంకను వెనుకకునెట్టివేయుచున్నవి. రాబౌలులో జపానీ యులు ఇంకను సేనలను ఎక్కువగా చేర్చుచున్నా రు. సాలమన్ దీవులలో బౌగెయిన్ విల్లెపైకి అమె రికా సేనలు దండయాత్రచేయుచున్నవి. అట్టి సేనల నుఆటకపరచిన జపానీయ యుద్ధనౌకలు తరిమి వేయబడినవి. ఇప్పుడీదీవిలో జపానీయసేనలు ప్రతి ఘటన విచ్ఛిన్నమైనది.

ఆస్ట్రేలియా, అమెరికావారల విమానాలు పసిఫిక్ లో జపానీయస్థావరాలపై దెబ్బలనువేయ టవల్ల ఈ పారిచాలానౌకలు జపానువారివి నష్ట మైనవి. ఇట్టిదెబ్బలు రాబౌలుపై ఎక్కువగా తగిలినవి. నవంబరు ౩ తేదీనుండి ౫ తేదీవరకు కావిం గు వైపున ఒక జపానీయ నౌక, బూకా వైపున ౩ జపానీయ యుద్ధనౌకలు [illegible] వాణిజ్యనౌక లు, బూగెయిన్ విల్లెవద్ద ౧౫ జపానీయ యుద్ధనౌక లు, పామాసు వైపున ఒక జపానీయ వాణిజ్య నౌక నష్టములైనవి—

బర్మా

బర్మాలో ఆకాశాయుధముల పెట్రోలు దళముల [illegible] రెండుతావులలో జరిగినవి. బర్మాపై బ్రిటిషువిమానాల యొక్కయు, అమె రికా విమానాల యొక్కయు దాడులు జరుగుచు నేయున్నవి.

అపూర్వమైన విమాన దాడి

బ్రిటన్ పై జర్మనువిమానాలు ప్రతిరోజు దాడు లు జేయుచున్నవి. ఫ్రాన్సు సముద్రతీరమందలి పెద్దతుపాకులనుండి ఇంగ్లాండు సముద్రతీరమందలి పెద్ద తుపాకులను అప్పుడప్పుడు తీవ్రముగా పరస్ప రము పోరాడుచుండుట జరుగుచున్నది-

జర్మనీపైనను జర్మనులాక్రమించిన ఫ్రాన్సు, హా లెండుమున్నగుదేశాలమీదను బ్రిటిషువిమానాల యొక్కయు అమెరికనువిమానాల యొక్కయు దాడులు ప్రతిరోజు జరుగుచున్నవి.

ఇట్టిదాడులయందు నవంబరు ౩ తేదీపగలు విల్హెల్మ్ షేవన్ మీద ౧౦౦౦ అమెరికను విమానాలు చేసినదా డిచరిత్రలో అపూర్వమైనది.

బ్రిటిషువిమానాలు ఆదురునాటిరాత్రి డస్సెల్ డో ర్ఫుమీద ౨౦౦౦ టన్నుల బాంబులను వర్షించినవి.

కావలెను

తెలుగులో బాగుగా కంపోజు చేయ గలవారు వెంటనే కావలయును. వారి పనినిబట్టి తగు వేతనము ఇయ్యబడును.

వివరములకు:—

మేనేజరు
గోలకొండపత్రిక, హైదరాబాదు.

ఏ. ఆర్. పి. వార్డనులపై చర్యలు

హైదరాబాదు (దక్కన్) నగరంలో ఏ. ఆర్. పి. అధికారులు ఒకనికి మంజూరైనకూ పనును అతనికి యివ్వకుండాపోయినందుకై వార్డను ను ఒకరిని చాలానుచేయుచున్నారు.

సికింద్రాబాదు (దక్కన్) పట్టణములో ఏ. ఆర్. పి. వారు చక్కెరకూపనులపై దొంగసంత కములను చేసిరనియు, ఆసికింద్రాబాదు ప్రాంత మునకు ఆహారపదార్థాల సరఫరాశాఖ డైరెక్టర్ అగు సి. సి. పాల్ గారి సంతకమువారు దొంగసంతక మును చేసిరనియు ఆరోపణపై అరెస్టు చేయబడి నారు. పోలీసు వారు పరిశోధనలు చేయుచున్నారు.

—

సింగపూరులో జపానువారి "ఇండియా ప్రభుత్వ" స్థాపన

చైనాప్రభుత్వముయొక్క క్రొత్త ప్రచురణశాఖ మంత్రియగు డాక్టర్ హోచ్ సి. లియాస్గుగారు అక్టోబరు ౨౦ తేదీన [illegible] చేసిన ఉప న్యాసములో బర్మా [illegible] జపానీయసేనలు ఓడించబడినయెడల ఆ సేనలతో బర్మాలోని [illegible] జపాను వారు దండయాత్రజేయుదురనుట తెలుసుకొను అవకాశమున్నదనుటలో మరువరానిది. సింగ పూరులో జపానువారు "ఇండియా ప్రభుత్వము" అనుపేరుతో ఒక తాత్కాలిక ప్రభుత్వమును ఏర్పర చినారనిచెప్పి, ఇండియన్ సాత్వేషన్ ఆర్మీ అను దానిని ఏర్పాటుచేసి అందులో భారతీయ స్త్రీలను చేర్చినారనిరి.

— —

గోలకొండడైరీ

౧౩౫౪ ఫసలీ

ఇంకా కొలది ప్రతులు మాత్రమే మిగిలియున్నవి
విలంబముచేసి ఆశాభంగము నందవద్దు

కొద్దిదియాలు వకీలుతో అవసరములేకుండా పరిష్కరించుకొనుటకు తోడ్పడగలదు.

మేలైన గ్లేజుకాగితములతో తయారుచేయబడి, రైతులకు, పైరవీకార్లకు పటేలు పట్వారీలకు వ్యవహారస్థులకు, వ్యాపారస్థులకు, దైనికచర్య వ్రాసు కొనుటకు —

టప్పా, టెలిగ్రాం, రైల్వే, కస్టోడియన్, విషయాలు— రైతులహక్కులు జమాబందిఖానూనులు, మాల్గుజారీ క్రొత్తఆహకాములు, మాఫీలవిష యాలు, లోకల్ ఫండు విషయాలు, అప్పిచ్చువారి కొనుసను మొదలగు మిక్కిలి ఉపయోగమైన విషయాలతో సహాయున్నది.

మాడైరీలవెల—క్యాలికో బైండుడైరీ వెల రు. ౨ — ౪ — ౦
సగం చర్మం డైరీ వెల రు. ౨ — ౧౦ — ౦

జీలకఱ్ఱ

"నిజాంరాష్ట్రీఆంధ్రప్రాంతమున స్థిరనివాసులై నవారంతరును ఆంధ్రులని ఎంచబడుదురు" అనినవ నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభవారు ఆంధ్రశబ్దనిర్వచ నంచేశారు. దీనితో ఆంధ్ర ప్రాంతంలో నివసించేగుజ రాతీలు, మార్వాడీలు, అరవవాళ్లు, మహమ్మదీ యులు, గూర్ఖాలు, సిక్కులు, వగైరా అందరూ ఆం ధ్రులక్రిందనే పరిగణింపబడుతారు. వీరికందరికీ యీసభలో స్థానంవుంటుంది. వుండిగూడాను! కాని, చాలవిపరీతవిషయంగాకన్పిస్తుంది. వారిలో ఎవరైనా ఆంధ్రుడని నిల్చబడడానికి అంగీకరి స్తాడా? నేనుఆంధ్రుడననిగర్విస్తాడా? ఆంధ్రుల విజ్ఞానమూ నాగరిక తావృద్ధిలోకి వానిని హృదయ పూర్వకంగాకోర్తాడా? ఇవంతాకల్ల! ఎవనిరక్తనా ళాలలో ఆంధ్రరక్తంలేకో, ఎవడు పూర్వులనిగ ర్వించడో, ఎవడు "నాఆంధ్రులు" అనిచెప్పనిగ్ర హీగజాలడో, అట్టి ఆంధ్రేతరులనందరినీ "ఆం ధ్ర" శబ్దనిర్వచనంలో చెప్పడం దుస్సాహసమనే చెప్పాలి. ఒకవేళమనకు వివేకంలేక, వాళ్ళనందరినీ ఆంధ్రులనిచెప్పినప్పటికీ, తాము ఆంధ్రులమనివారు అంగీకరిస్తారా? ఏ గుజరాతీవాని దగ్గరకైనాపోయి "మీరెవరని" ప్రశ్నిస్తే "మేముఆంధ్రులమని" జ వాబుచెప్తాడా? మన కిళ్ళీనమిలిచ్చేవాళ్ళను గూడా ఎలితేతెలుగుమాట్లాడినా ఆంధ్రులమని చెప్పుకొం టారేమో!

ఇట్లాంటివి [illegible] నిర్వచనం చేయవలసినగల కార ణమేమిటో బోధపడడంలేదు. ఆంధ్రప్రాంతమం టేఏదివరకు? దానినిర్ణయించదు. సిద్ధి ఎవరు? సర్కారుదాకనిర్ణయించిన తెలంగాణమనుజుడా? మరి, మరాఠ్వాడా [illegible] ఆంధ్రులనిగతియేమిటి? [illegible] యీసభలో స్థానం లేదా? ఎక్కడివారో వచ్చి ఆంధ్రదేశములకిందిలో స్థానమున్నదిగాని నిజమైన ఆంధ్రునికి మరాఠ్వాడా లో స్థిరనివాస మేర్పరచుకొనినకారణంవల్ల యీ సభలో స్థానం లేదా? యింతకన్న విచిత్రమైన విష యమరేమైనావున్నదా? ఇక "ఆంధ్రప్రాంతము లో స్థిరనివాస మేర్పరచుకొనినవారు" అనడంలో అర్థమేమిటి? రాజకీయరంగాలలో ఆంధ్రులు, మ హారాష్ట్రులమనిఅనుకొనే మహారాష్ట్రులే యీవిధం గాపప్పులో కాలువేస్తే యింగ తావాళ్ళను గతిచెప్పే దేమిటి? మీకు తెలియకపోతే యితరులనుచూచితె లుసుకోండి! ఇదేనాంచలం!!

మొదాసురున నేర్పుకున్న (విశేష) ఆంధ్రమహాసభ ను మహారాష్ట్ర, వారు చేసిన నిర్వచనమేమిటో తెలు స్తుంది. "ఆంధ్ర మయు మాతృభాషగాగలవారును, ఆంధ్రభాష, వారు పారంపర్యముగలిగి దానియందు అభిమానమున్నవారును ఆంధ్రు లమప్రాచ్యులని అంగీకరించు వారందరూ ఆంధ్రులనబడుదురు" అనివుంది. ఇట్లాచెప్పడంలో సబబువున్నది. బలవంత బ్రాహ్మణాసక్తులుగా [illegible] లో నివసించే [illegible] పట్టుకొని "ఆంధ్రు"లనిపిస్తే [illegible] ఆంధ్రులకాము, [illegible] ఆంధ్రమహాసభకా జాలదు. [illegible] లో నేయున్నట్లే, యీసభలో [illegible] వు. [illegible]

ఆంధ్రసాహిత్యంక్షీణించింది! ఆంధ్రుల నా గరికత కాలగర్భంలో నిద్రపోతున్నది! మనశిల్పక ళానైపుణ్యం అజంతాగుహలలో దాక్కున్నది! మన శౌర్యం, ప్రతాపం, ఓరుగల్లుకొండపల్లిశిథిలాలలో పడుగుబడిపోయింది! విదేశభాషలఒత్తిడికి మనమా తృభాష మనసాహిత్యం రోజురోజూ క్షీణిస్తు స్తున్నాయి! త్యాగరాజు తెలుగువాడు గనుక త్యాగ రాజకృతులను పాడగూడదని అనవలసినంత [illegible] నచేస్తుంటేకద్దుమాటమాటలాడుతున్నాము! దేశదేశాలనుండి అనేకమంది యాత్రికులు "కూ చిపూడి" వచ్చి భరతనాట్యాన్ని అభ్యసించి అఖండ ఖ్యాతిని సంపాదిస్తుంటే మనము దేబెలలాగామా స్తున్నాము. మనసంపదను యితరులందరూ ఎగబడి దోచుకొంటుంటే, మనంవారిందరినీ "భాయీ" అని భ్రాంతిపడుతున్నాము! ఇకనైనాత్వరలోమే ల్కొనాలి! మూడుకోట్లఆంధ్రులు ఏకకంఠంతో విజయనినాదంచేయాలి! తిరిగి మనొకసారి తెలుగు తెలుగుబావుటా స్వచ్ఛందవినీలఆకాశంలో గ

శ్రీ ముదిగొండ మల్లికార్జునరావుగారు

ర్వంగా ఎగిరిపోవాలి! అంతవరకూ ప్రతిఆంధ్రు డూఅవిచ్ఛిన్నకృషి చేయాలి!

ఇంతవరకు నిజాంరాష్ట్రీఆంధ్రమహాసభ చేసినప నియేమిటో మనవిచేయగలరా? ప్రతిసంవత్సరం నా లుగైదువేల మహాసభసమావేశమనేపేరుతో తగ లబెట్టుతున్నారే! దానికిలభించిన ఫలితమేమిటి? ఇం తవరకు సంపాదించినదేమిటి? ఇదేవిధంగాపనిజేస్తే యింకొకశతాబ్దంలోగా ఎంతపని చేయగలమనే ధైర్యంవుందో మీలో ఎవరైనాచెప్పగలరా? సోద రులారా? వృథాఅభిమానాలువదలి, వ్యక్తిగతమే రుప్రతిష్ఠలకుప్రాకులాడడంమానుకొని, పార్టీలనే పేరుతో కావాకలహాలుమాని, ఎవరైనాచెప్పినపల హాలను చెడచెవినిబెట్టకవిని, మేముగొప్పవారమనే అహంకారంకొంతవరకు తగ్గించుకొని, ఆంధ్రజాతి అభివృద్ధిజెందాలనే పవిత్రమైనకోర్కెతో బయలు దేరి, పనిజేస్తే కొంతవరకు ముందుకుపోగ లుగుతాము.

ఆంధ్రమహాసభవారు కొంచెంశ్రద్ధవహించి, ప్ర తిసంవత్సరమూ సమావేశములనేపేరుతో వేలకొ లదిరూపాయలు దండుగచేసి రైళ్ళకూ, భోజనాలకూ దుర్వినియోగంచేసి నిదపోవడంకంటే యీక్రిందవుదహరించిన కొన్నిపనులను ఆ ధనంతో చేస్తేబాగుంటుందని మనవిచేస్తున్నాము.

౧ హైదరాబాదులో ఒకవిద్యాలయమునుస్థా పించి దానిలోమద్రాసు, ఆంధ్ర విశ్వవిద్యాలయ ముల విద్యాపరీక్షలకు శిక్షణయిచ్చుట.

౨ యీసభపక్షాన కొన్నిపరీక్షలనుపెట్టి భాషా జ్ఞానము ప్రచారము చేయుట. యోగ్యులకు బిరుదములొసంగుట.

౩ ప్రతిసంవత్సరము వ్యాసరచనపోటీలనుజ రిపి బహూకరించుట.

౪ ఉత్తమగ్రంథములను తెలుగులో అచ్చువే యించుట, యితరభాషలలోని గొప్పగొప్ప గ్రం థములను అనువదింపజేయుట.

౫ సభతరపున ఒక సాహిత్యపత్రికను నడు పుట.

౬ ఒక కళాశాలను స్థాపించి దానిలో చిత్ర లేఖనము, శిల్పము, భరతనాట్యము, సంగీతము మొదలగు ఆంధ్రుల అభిమానకళలను బోధిం చుట.

౭ ప్రభుత్వమువారిచేత పాఠశాలలలో హిం దూస్థానీతోపాటు ఐచ్ఛికసబ్జక్టులుగా మాతృభా షను విధిగానేర్పు యేర్పాటుచేయించుట.

౮ వ్యవసాయసంబంధమైన పత్రికలు వ్రాసి రాలను మాతృభాషలో వ్రాయించుటకు అవకాశ ముండునట్టి హక్కును ప్రభుత్వమువారిచే సంపా దించుట.

౯ ఒక కర్మాగారమును స్థాపించి దానిలో ఆంధ్రులగు పనివారలచేత చేనేతలను, అటువ స్తువులను, బొమ్మలను తయారుచేయించి అమ్మ కముచేయించుట

౧౦ ప్రతియేటా సమావేశముతోపాటు ఒక ప్రదర్శనమునుగూడాజరిపి, వ్యాయామపోటీ, చి త్రలేఖనపోటీ, సంగీతపోటీ, మొదలగునవి జరిపి బహుమతులొసంగుట.

౧౧ నాటకపోటీ నొకదానిని యేర్పాటుచేసి బహూకరించుట, ఉత్తమశ్రేణికిచెందిన నాటకము లనువ్రాయించి బహూకరించుట.

౧౨ హైదరాబాదు రేడియోలో తెలుగుప్ర సారకులకు ప్రత్యేకస్థానము యిప్పించుట.

౧౩ ఆయుర్వేదవైద్యమును ప్రచారముచేయు ట. మొదలగు అనేకపనులున్నవి. వేలకొలది రూ పాయలను భోజనాలకూ, రైళ్ళకూ, ఊరేగిం పులకూ, ఖర్చుచేసేకంటే పైపనులుచేస్తే బాగుం టుందని మా అభిప్రాయము. ఇష్టముంటే వినవ చ్చు! లేకపోతే యిదే సెలవు!!

— —

గోలకొండపత్రిక

స్వభాను సం॥ర కార్తీక శు ౧౧ సోమవారము

దేశీరాజులకు హితవు

లిన్‌లిత్‌గో ప్రభువుగారు వెళ్లిపోవుటకు ముందుగా నరేంద్ర మండలితో కలిసి వారికి హితబోధచేసి వెళ్ళిపోయినారు. దేశీప్రభువులకు ప్రతి వైస్రాయిగారున్నూ ఇంతో అంతో బోధచేయుచునే యుంటారు. ఒక వైస్రాయిగారు ఒకమారు కఠినముగా అంటారు. ఇంకొక వైస్రాయిగారు ఇంకొకమారు మెత్తమెత్తగా అంటారు. మొత్తానికి ఒకవిధమగు బోధ వారి సూక్తి ముక్తావళిలో ఇమిడియుంటుంది. కాలముకొద్ది వాతావరణముకొద్ది ఆ బోధ మారుతూ ఉంటుంది. క్రిప్సుమహాశయులు హిందూస్థానానికి వర[ప్ర]సాదరాయబారమును తెచ్చిననాడు దేశీరాజుల ప్రతినిధులు కొందరు రాజుల గతి యేమండీ అని అంటే, వారు ముందు రానున్న స్వరాజ్య ప్రభుత్వముతో వారు సమాధానపడవలసి యుంటుంది అని సెలవిచ్చేవరకు దేశీరాజులు రిచ్చపడి దద్దరిల్లిపోయిరి. కాని స్వరాజ్యమునుపొందుటకై ఆహ్వానింపబడిన కాంగ్రెసుమాత్రము ఆనంద సాగరములో మునుగక పోయెను. ఎట్లైతేనేమి దేశీరాజుల అదృష్టం చేత క్రిప్సు రాయబారము భగ్నమైపోయెను. అందుకే కదా, "నందో రాజా భవిష్యతి మాఘకుంభములే, తొలిగండము తప్పితే నూరేండ్లు ఆయుస్సు!"

ఇపుడు వెళ్లిపోయిన వైస్రాయి బహాద్దరుగారికి వీడ్కోలును ఇచ్చుచు నరేంద్రమండలి ప్రధాన నవనగరు మహారాజులుంగారు తమ సోదర దేశీప్రభువులనుగూర్చి కొన్ని వరాలు అడిగిరి. చూచినారా మేమెట్లు యుద్ధమందు సహాయం చేయుచున్నామో, యుద్ధము ముగిసిన తర్వాత మమ్ము మరచిపొయ్యేరుసుమా, వట్టి అల్లరిచేసేవారి ఆగడమును తప్పించుకొనుటకై వారి గడిబిడలను శాంతింపజేయుటకై మాకు అపకారముచేసేరు అని నవనగరు మహారాజులుంగారు సెలవిచ్చిరి. దానికి వైస్రాయిగారు నేరుగా జవాబియ్యలేదుకాని దేశీప్రభువులను మేము ఎల్లప్పుడున్నూ రక్షించుటకు సిద్ధముగానున్నాము. కాని మారక్షణకు మీరు అర్హతను సంపాదించుకొనవలెను అని సెలవిచ్చిరి.

నవనగరు మహారాజుగారి మాటలున్నూ వైస్రాయిగారి మాటలున్నూ సాధారణమైన మాటలుకావు. అవి రాజకీయపుమాటలు. రాజకీయములలో సూటిగా మాట్లాడరు. దానికొక అలంకార విశిష్టమగు డొంకతిరుగుడు భాష కలదు. ఆభాషలోనే ఈ యుభయ మహాపురుషులు మాట్లాడినారు.

దేశీప్రభువులు తమ సనదులను భద్రముగా నుంచుకొన్నారు. ఒక్కొక్క ప్రభువుకును ఎన్నో సనదులు కలవు. ఒక్కొక్క ప్రభువుతో ఈస్టిండియా కంపెనీ కాలములోను తర్వాతకాలములోను ఎన్నో కరారునామాలు చేసుకొని యుండిరి ఎన్నోమారులు ఇచ్చిపుచ్చుకొనుటలు జరిగెను. తుదకు ౧౮౫౭ నాటి విప్లవానంతరము దేశమందు బ్రిటిషు సామ్రాజ్యము స్థిరపడిపోయెను. దేశీరాజులందరును సామంతులైరి. సామంతులైనట్లు సనదులు లేవందురేమో? వాటికి సనదులెందుకు? దేశీరాజుల వర్తనయే రుజువుపరచుచున్నది. వారు చక్రవర్తిగారినుండి బిరుదులు పొందుతారు. వారు పసందుచేసిన మంత్రులను ఏర్పాటు చేసికొందురు. విరాసతు వైస్రాయినుండి అంగీకారం పొందవచ్చును. రెసిడెంట్లు, ఏజంట్లు దేశీసంస్థానంలో ఉందురు. సామంత స్నేహము (Subsidiary alliance) అనునది వెల్లస్లీ కాలములోనే, ౧౫౦ ఏండ్ల క్రిందటనే దేశీప్రభువులు ఒప్పుకొనిరి. దేశీప్రభువులకు విదేశీరాజులతో వ్యవహరించు అధికారములేదు. దేశీప్రభువులు తప్పులుచేస్తే వారిని దించి వారి స్థానములో మరొకరిని గద్దెనెక్కింతురు. అట్టి వైనైనను కలవు. కావున దేశీరాజులు మా సనదులు మా సనదులు అంటూఉంటారు. దాసికేమర్థమో స్పష్టముకాలేదు. రీడింగుగారేమో దేశీరాజులు మా సామంతులు అని స్పష్టముచేసిపోయిరి.

భావిరాజ్యాంగములో దేశీరాజులస్థానము ఎట్లుండునో చెప్పజాలము. వారికి అంతగా అపచారము కాకుండునట్లుగా చూచుకొంటాము అనే ధోరణిని బ్రిటిషు ప్రభుత్వమువారు ఈ రెండేండ్లనుండి బాగా వెల్లడించుచున్నారు. దేశీసంస్థానాలలోని ప్రజలలో అపూర్వమైన కదలిక కలిగినది. దానిని దేశీప్రభువులు గ్రహించినారు. వైస్రాయిగారుకూడా ఏమైనా మీ ప్రజలకియ్యండి అని అంటూవచ్చినారు. ప్రభువులున్నూ ఏదో కాస్త ఎటులో ఇచ్చుచున్నారు. కాని అది మాత్రమున్నూ తృప్తికరముగా లేదు. ఇప్పటి పరిస్థితియేమో యిట్లున్నది. యుద్ధానంతరం అమెరికావారు ప్రపంచమంతా విస్తరీతిగా మాటిమాటికి వివిధస్వాతంత్ర్యాలనుగూర్చి ప్రకటించుచున్నారుకదా. అవి మన దేశీ సంస్థానములలో ఎంతవరకు వర్తించును అనేది యిప్పటి పరిస్థితినిబట్టి సందేహాస్పదముగానే యున్నది.

నిజాం రాష్ట్ర పద్మశాలి యువజనసంఘ వార్షికోత్సవము

పైసంఘం త్రైవార్షికోత్సవము స్వభాను సం॥ కార్తీక బ॥ ౩ ఆదివారం [illegible] హైదరాబాదు కాచిగూడ [illegible] ధర్మశాల భవనమునందు జరుగును. పద్మశాలి సంఘ పితామహ శ్రీ మాన్ వడ్డెపల్లి [illegible] గారు అధ్యక్షతవహించుటకు దయతో నంగీకరించియున్నారు. కావున అభిమానులగు పద్మశాలి సోదరులెల్లరు తప్పక వార్షికోత్సవములో పాల్గొని మమ్ము [illegible] జేయగలరని కోరుచున్నాము.

ఎల్లండి అనంతయ్య,
కార్యదర్శి: ని॥ రా॥ యు॥ సంఘం.

* *

హైదరాబాదు కమర్షియల్ కార్పొరేషను యొక్క మేనేజింగుడైరెక్టరు అగు అహమ్మదు మొహియొద్దీన్ గారు హైదరాబాదుస్టేట్ బ్యాంకు మేనేజింగుడైరెక్టరుగా నియమింపబడనున్నారట.

* *

సికింద్రాబాదు [illegible] శ్రీధన్వంతరి శంకర్ వైద్యశాలయందు ౩౦—౧౦—౪౩ తేదీన సాయంకాలము, శ్రీధన్వంతరీ జయంతిఉత్సవము మహా వైభవముగా ౧౧ గంటలనుండి నాలుగుగంటలవరకు జరిగెను. అందు వైద్యులు తనితరులు [illegible] పాల్గొనిరి. ఇట్టి సందర్భమున నాగముపత్తి ద్వివేదిగారు అధ్యక్షులుగా నుండిరి. డా॥ ఎం. కిషన్‌రావుగారును, ఆయుర్వేదరత్న డా॥ ఎం. ఆర్ట్ గారును మున్నగువారు ఉపన్యసించిరి.

పొగాకు పన్ను

ఆలంపూరు తాలూకానుండి ఒకరైతు ఇట్లు వ్రాయుచున్నాడు.

"ఈసంవత్సరం పొగాకు పన్నులు చాలా ఎక్కువగా సర్కారువారేర్పాటుచేసినారు. పొగాకుపండించేవారికంటే పొగాకుపన్ను చాలామించిపోయినది. పొగాకుమారుచేస్తేపన్ను పుట్టికటింటికి ౨౦రూ॥అగును. కట్టగాకట్టితే పుట్టికి౨౦రూ॥ అగును. పొగాకుధరలు పుట్టికి ౩౦—౪౦రూ॥ వరకున్నవి. ఇకఎట్లుబ్రతకవలెనో తెలియకున్నది. పొగాకునుఅమ్ముకున్నాగాని సర్కారువారికి పన్ను రైతు లిచ్చుకొనితీరవలసినదేనా?"

బట్టలమ్మేవారు ౩౧డిసెంబరు వరకు పాతసరుకును అమ్ముకొనితీరవలెనని హైదరాబాదు ప్రభుత్వమువారు మరొక ప్రకటనద్వారా కాలమును పొడిగించినారు.

* *

హైదరాబాదు రాష్ట్రములో అడవిమనుష్యులను విచారించుకొనుటకు ఒక ప్రత్యేకాధికారిని మీర్ మొజంహుసేన్‌గారులనే ఇన్స్పెక్టరు [illegible] గ్రిగ్సన్‌దొరవారు ఏర్పాటు చేసినారు.

* *

సికింద్రాబాదు పాండురంగవీధిలో హిందూసేవా సంఘమువారు హిందూ పుస్తకాలయమును స్థాపించినారు. అందు హిందూమతసంబంధవాఙ్మయము మాత్రమే తెప్పించుచుందురు. పలువురు చందాలిచ్చినారు.

* *

హైదరాబాదులో రేషనింగు భగ్గుమానమును గురించిన అపోహలతొలగించుటకై ప్రభుత్వమిట్లు తెలుపుచున్నది. ప్రతిమనిషికిన్ని తిండికొరకు చిట్టీ లిత్తురు. అవిసంవత్సరంవరకు చెల్లుబాటుఅగును. ఈ చిట్టీలను కొంతఅధికారి యింటింటికిపంచి పెట్టును. ఎవరిపేరైనాతప్పితే మరల చేర్చిపెట్టబడును. ఎవరికిన్ని తప్పకుండునట్లుగా సరిచూడబడును. రేషను చిట్టీలేనివారు కొంత అధికారికి తెలిపినవెంటనే సవరింపబడును. చట్టాలుగా తిండికొంత పట్టణాలకువచ్చునంతా హోటళ్ళకుపోయినవచ్చును.

ఆంధ్ర సారస్వత పరిషత్తు

ని. రా. ఆంధ్రసారస్వతపరిషత్తునకు శ్రీ యం. శంకరనారాయణరావుగారు అధ్యక్షులుగా నుండిరి. మధ్యకాలములో వారు నగరాంతరములో ఉద్యోగాంతరమును స్వీకరించుటకు రినందున వారి పదవిని నాకు ఇచ్చియుండిరి—ఇప్పుడు వారు తిరిగి తమ ఉద్యోగములో హైదరాబాదులో చేరియున్నారు—అందుచేత వారిపదవిని వారికిచ్చుటతో మరల అప్పచెప్పుచున్నాను. ఇకముందు మళ్లీ శ్రీశంకరనారాయణరావుగారే అధ్యక్షులుగా పనిచేయుదురు.

సు. ప్రతాపరెడ్డి.

హైదరాబాదు(దక్కన్)నగరంలో సుల్తాన్ బజారులో శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయమునందు ఆంధ్రనాటకపితామహధర్మవరం కృష్ణమాచారిగారివర్ధంతి అక్టోబరు౩౧తేది ఆదివారం సాయంకాలం జరుపబడెను—ఉస్మానియా విద్యాపీఠ ఇంగ్లీషుప్రొఫెసరుగు శ్రీ తకళ్ళవీరభద్రరావుగారు అధ్యక్షతవహించిరి—"దక్కన్ క్రానికల్" డెయిలీ యొక్క సంపాదకులగు శ్రీ యుత వి—పద్మనాభాచారిగారు "కృష్ణమాచారిగారి నాటకరచన విధానమునుగురించి" ఉపన్యసించిరి—

* *

గుల్బర్గా అవ్వల్ తాలూకాదారు రాజాబహద్దూర్ రావుగారు ఉద్యోగమునుండి విరమించుకొనబోవుచున్నందున ఆరునెలల సెలవు పొందుచున్నారని తెలియుచున్నది—

"హైదరాబాదు కో-ఆపరేటివు ఇన్సూరెన్సు సొసైటీ" యొక్క మేనేజరు మాధవరావు అణ్ణాగారు, బొంబాయి, మైసూరుల కుపోయి భీమా వ్యాపారాన్ని గురించి, ఇతరపరిశ్రమలనుగురించి రెండువారాలుండి తెలిసికొని నవంబరుమొదట హైదరాబాదు(దక్కన్)నగరానికి వచ్చినారు—

బెంగాలు పీనుగల అవస్థ

బెంగాలులో కలకత్తానగరంలో అక్టోబరుమొదటివారంలో హిందూసత్కారసమితియు, అంజుమన్ ముఫీదుల్ ఇస్లాం వారున్ను ౫౩౦౦ శవములకు సంస్కారములను జరిపిరి.

చాందూరులో కట్టెలు లేక శవాలను కుప్పలుచేసి పూడ్చుచున్నారు. ఒక్కొక్కప్పుడు శవాలను ఏటిలో పారవేయుచున్నారు

పాట్నాజిల్లాలో చేరాలో అంత్యక్రియలకు ఖర్చులను భరించలేక శవాలను నదులలో పారవేయుచున్నారు. అక్కడ ప్రతిరోజున్ను అనేకమరణములు కలరావల్లను, సోపులకముల్లను కలుగుచున్నవి.

బెంగాలురాష్ట్రపు క్షుద్బాధితులకై ప్రభుత్వమువారి విధానము

భారతదేశపు వైస్రాయిగారు బెంగాలులో మారువేషంలో సంచారముచేసి క్షుద్బాధితుల బాధలను చూచినతర్వాత వైస్రాయిగారున్ను, బెంగాలు ప్రభుత్వమువారు అనుమతించి పత్రికలకు చేసిన ఒక ప్రకటనలో క్షుద్బాధితరక్షణకై ఏర్పాట్లు తెలుపబడినవి. ఎవరైతే ఏమీ లేకుండా తిండిలేక మాడుచు కలకత్తానగరములో తిరుగుచున్నారో అట్టివారలను అక్కడక్కడ కారణరక్షణాలకు తగిన ఏర్పాట్లుచేసి అక్కడికిచేర్చి వారలస్థితి బాగుచేసినతర్వాత వారల స్వగ్రామాలకు పంపించివేసెదరు. ఏ జిల్లాలో జనులిట్లు తిండిలేక నానావస్థలు పడుచున్నారో అక్కడకు సైనికశాఖవారి ఆహారపదార్థములనుంచి పంపించుటకై వైస్రాయిగారు ప్రధానసేనానిని కోరదరట, తిండిధాన్యములు జిల్లాలకు సరిగా రవాణా యగునట్లు చేసెదరట.

భార్యలసత్యాగ్రహమునకు సనాతనపురుషులులొంగిరి

లక్నో, అక్టోబరు ౨౭

ఎవరిభార్యలైతే సరళసత్యాగ్రహమును బూనిరో ఆసనాతనపురుషుల దరువు శుక్రవారము నాడు హనుమాన్‌గర్హిలో దేవుని సముఖాన నిలిచి తాము కేంద్రశాసనసభ ఎదుట సత్యాగ్రహమును చేయకుండుటయేగాక, తాము హిందూస్త్రీల సొత్తు—అనగా స్త్రీల వారసత్వపు హక్కుల నిచ్చుటకొరకు శాసనసభలో చర్చకు తేబడియున్న చిత్తుశాసనములను బలపరచెదమని ప్రమాణముచేయుటచే ఆభార్యలు తమ సత్యాగ్రహమును వదలినారని "పయనీరు" పత్రికయొక్క ఫైజాబాదు విలేఖరి పత్రికకు వార్తనిచ్చినాడు.

యుద్ధము మూలమున కొన్నిలాభములు

[ఒక విలేఖరి]

౧ నాలో ఒకమిత్రుడు "కళ్ళము నుండి ఇంటికి వచ్చువరకు ఎంతోధాన్యమును నిర్లక్ష్యముగా ఎవరుఅడిగిన వారికిలేదనక ధర్మము పెట్టుచుంటిమి. ఇప్పుడో ఒక్కొక్కగింజను భద్రముగా ప్రోగుచేయవలసినకాలము వచ్చినది" అనెను, అనగా పుష్కలముగుటంచే మనకు కలిగిన తగని నిర్లక్ష్యత వపోగొట్టుటకు, మరి ధాన్యమునకు తగినగౌరవము కలిగించుటకు ఈ యుద్ధము ఒక కారణము.

౨ అనేకులిపుడు శేవు బ్లేడ్లు మొదలగు విదేశవస్తువులకు అడిగినద్రవ్యమిచ్చుటకు సిద్ధపడినను కొన్ని దొరకకుండుటచే "అయ్యో, ఇతర దేశీయులందిచ్చు వస్తువులచే సాగుచుపడిన మనకేదేగతికదా! స్వదేశీవస్తువులను ప్రోత్సహించలేమకదా. అట్లయిన మనకీగతిపట్టక పోవునుగదా" అని సహజముగా వాపోవుచున్నారు. ఇట్టి అభిప్రాయమార్పు ఎంతోమంది నాయకుల నోరుపగుల మొత్తుకున్నను కలుగకపోయెను.

౩ ఈ యుద్ధమూలమున మనదేశమున అనేక పరిశ్రమలు స్థాపించబడుచున్నవి. దీనిచేదేశావ్యవృద్ధి కలుగును.

౪ ఇంతవరకు పనికిరాని అనేక మరిన్ని వస్తువులను పరిశోధనచేసి వాడుకలోనికి తెచ్చుచున్నారు. ఇది యు ఆర్థికాభివృద్ధిహేతువే.

౫. ప్రజలకు భూగోళము, ఒకవస్తువునకు వేరొకదానితో సంబంధజ్ఞానము మొదలగు సూక్ష్మజ్ఞానములెన్నో కలుగును.

దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వ చర్యకు మదరాసు కార్పొరేషను ప్రతిక్రియ

అక్టోబరు౩౦తేదిన మదరాసు కార్పొరేషను, అనగా మదరాసు పురపాలకసంఘమువారిసమావేశములో ఆమోదించిన ఒక తీర్మానమందు దక్షిణ ఆఫ్రికాలో ఇటీవల ప్రభుత్వమువారు భారతీయులు యూరోపియనులుండు ప్రదేశములలో భూములను కలిగియుండరాదని చేసినశాసనమునకు ప్రతిక్రియగా మదరాసు కార్పొరేషనుకు సంబంధించినట్టి భూమినిగాని, స్థిరాస్తినిగాని దక్షిణ ఆఫ్రికావాసియైన ఏయూరపీయునికైనా అమ్మకుండ చేయవలెనని శాసించినారు.

ని. రా. ఆంధ్రమహాసభ

జల్లేపల్లి గ్రామకమిటీ సమావేశము

౨౫—౧౦—౪౩ తేదీన ఎన్నికలు జరిగినతరువాత గ్రామకమిటీసమావేశం శ్రీయుత రామభద్రారెడ్డిగారి అధ్యక్షతన సమావేశమైనది. కమిటీసభ్యులందరును పాల్గొనిరి. ఈ క్రింది తీర్మానము అంగీకరించబడినవి.

౧ ఈతీర్మానమును ప్రకటించజాలము.

౨ ఖాల్సాప్రభుత్వము ఖాల్సాగ్రామాలలో యందు అధిక ఆహారోత్పత్తికై రైతులకొసగుచున్న సౌకర్యములైనను సర్ఫేఖాసు ప్రభుత్వమువారు కలుగజేయునందులకు ఈ కమిటీవారు తమ అసంతృప్తిని వెల్లడించుచు తక్షణమే అవసరమగు ఏర్పాట్లు జేయుటకు సర్ఫేఖాసు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

ఎక్కువ ఎరువులువేసి బావులక్రింద ఎక్కువ సేద్యముచేసి వేసంగిపంటలు అధికముగా పండించి దేశమును ప్రస్తుతము ఆవరించియున్న ధాన్యపు కొరతను తొలగించుటయందు తోడ్పడి తమ దేశభక్తిని ప్రకటించుటకై ఈకమిటీవారు ఈ గ్రామరైతులను ప్రార్థించుచున్నారు—

౩ ఖాల్సాయిలాకాలో జేరబావులీ భూముల ధారాలలో రూపాయిలో ౦—౧౦—౭ మాఫీకొసగబడుచున్నది; సర్ఫేఖాసు ఇరిగేషనువిధానము అన్నివిధాలా ఖాల్సావలెనే నున్నప్పటికిని జాగీర్లలోవలె రూపాయిలో ౩ అణాలుమాత్రమే జేరబావులీ భూములకు మాఫీయొసగబడుచున్నందుకు ఈకమిటీవారు తమ అసంతృప్తిని వెలువరుచు ఖాల్సాయిలాకావలెనే ఇచ్చటగూడ మాఫీలనొసగి ఈకరువు కాలమునందుఆధికాహారోత్పత్తి ప్రోత్సహించుటకు సర్ఫేఖాసు ప్రభుత్వమువారిని కోరుచున్నారు—

౪ గ్రామజనసంఖ్య ౨౦౦౦లకు మించియున్నప్పటికిని ఇక్కడ ప్రభుత్వపాఠశాలలేదు. ఆకారణముచే గ్రామప్రజలవిద్యాభివృద్ధికి ఆటంకము కలుగుచున్నది. ఖాల్సాయిలాకాయందు ఇంతకంటె చిన్నగ్రామములయందుకూడ పాఠశాలలు నెలకొల్పబడియున్నవి—కావున ఇచ్చట ప్రాథమికపాఠశాలనెలకొల్పుటకై ఈకమిటీవారు సర్ఫేఖాసు ప్రభుత్వమును కోరుచున్నారు.

ఈ గ్రామమునందు ఈ తేదీవరకు జరుపబడిన కార్యక్రమ నివేదిక

౧ అధికాహారోత్పత్తికై రైతులలో ప్రచారము గావింపబడినది. వానకాలము వరిపంటయందు ౧౦౦ బస్తాలు ఎరువునుగలిపించి వేయుపడినది. ప్రచారఫలితముగా వేసంగిపంటలలో ఎక్కువగా ఎరువువేయించుటకై ప్రయత్నము చేయబడుచున్నది. కనీసము ౫౦౦బస్తాల ఎరువునుగలిపించి వేయించగలమను నమ్మకముగలదు. ౨ కలరానివారణ దర్భమున (౧౧౦౦)మంది గ్రామప్రజలకు టీకాలు ఇయ్యబడినవి. కలరానివారణకై తీవ్రప్రచారము జేయబడినది. నలుగురిమరణముచే కలరా [illegible] అరికట్టబడినది. ౩ గ్రంథాలయమును పునరుద్ధరించు ప్రయత్నములు జరుగుచున్నవి. గ్రంథాలయమునకు స్వంతభవనముగలదు. ౪ మూడువార్తాపత్రికలు తెప్పించబడుచున్నవి. రోజు అరుగుపు పఠనావసరము యందును. ౫ గ్రామస్థులకొందరికి ఇండ్లులేనందున గ్రామ సమీపమునందున్న గాయరాన్ భూమిని కావుతాగా మార్పుచేయుటకు కార్యక్రమము జేయనైనది. దీనికొరకై ప్రజలనుండి రు౧౦౦ లు ప్రోగుచేయనైనది. ప్రయత్నము సాగుచున్నది.

వరంగల్లు వైదిక కళాశాల ప్రథమ వార్షికోత్సవము

నా—౯ తై ౧౩౫౩ ఫసలి తేదీలలో వైదికోత్సవము వరంగల్, సింహాద్రిబాగులో జరుగును. శ్రీమంతురాజా శ్రీనివాసరావు సేమంతుఆయుర్వేదవిద్యాగ్రత్న్యాయుర్వేదమార్తాండజాగీరుదారుగారు సభాప్రారంభ మొనరింతురు, శ్రీయుత రాజాబహద్దూర్ వెంకటరామారెడ్డి, బి, ఎ, గారు అధ్యక్షత వహింతురు— మొదటిరోజు సాయంత్రము ౫గంటలకు అధ్యక్షులు శ్రీమాన్ ఉపన్యాసకేసరి సుబోధక సుధీమణి శ్రీయుత్ కందాడ రంగాచార్యులగారి అధ్యక్షతన శ్రీయుత ఉమామహేశ్వర పండితులవారు శ్రీయుత సాహిత్యాచార్య భీష్మదేవుగారల ఉపన్యాసాలు గానకోకిల టి. రత్నమాచార్యులగారి గాత్రకాలక్షేపము మాదంగికరత్న కోటి శ్రీరంగాచార్యులగారి మృదంగంతో సహాజరుగును.

రెండవరోజు సాయంకాలము ౫గంటలకు శ్రీయుత రాజాబహద్దూర్ వెంకటరామారెడ్డి ఓ బి. ఇ. గారిఅధ్యక్షతలో శ్రీయుత చిదిరెమఠం వీరభద్రశర్మ, శ్రీయుత బూర్గుల రామకృష్ణారావుగారల ఉపన్యాసాలు కార్యదర్శినివేదిక, వానమామల ఆస్థానవిద్వాన్ నారాయణపల్లిగారి వేణుగానము జరుగును.

మహబూబునగరం

శ్రీస్వామి దయానందసరస్వతీగారి నిర్యాణోత్సవము

(స్వ. వి.) మహబూబునగరం ౨౪-౧౧-౧౩౫౮ ఫ.

దీపావళినాటిరాత్రి కొంపట్లందరు దీపాలు వెలిగించి, మామిడాకులతోరణములు, బంతిపూలహారములుకట్టించిఇండ్లనుఅలంకరించియుండిరి. బ్రాహ్మణులనుపిలిపించి ధనపూజలు,భోగమువారినిపిలిపించి నాట్యములు పాటకచ్చేరీలు జరుపుచుండిరి.

కాని స్థానికఆర్యసమాజములో శ్రీస్వామిగారి నిర్యాణోత్సవ ప్రస్తావనజరిగెను. ఇచ్చటికొందరు వకీల్లు, విద్యార్థులువిచ్చేసియుండిరి. వ్యాపార్లకెలకొ వారిలక్ష్మి పూజలనుండి విరామము లభించలేదు.

హవనసంధ్యానంతరము శ్రీకిషన్‌సింగుగారి ఈశ్వరప్రార్థనజరుపబడెను. శ్రీయం. నారాయణరావు వకీలుగారు శ్రీస్వామిగారిజీవితచరిత్రను విపులముగా తెలిపిరి. శ్రీ పి. నరసింహరావువకీలుగారు శ్రీస్వామిగారు వైదికధర్మమును ఏలస్థాపించిరి? ప్రస్తుతకాలమునకు దీనిప్రాముఖ్యత ఏంతఅవసరము సనాతనులకు ఆర్యులకుగలిగినఅభిప్రాయభేదాలను గనపర్చుచు; ఆర్యసమాజముయొక్క ముఖ్యావసరమునుగూర్చి తెల్పిరి.

శ్రీ ఏ. చన్నకేశవులు. శ్రీస్వామిగారు దీపావళి రోజు నిర్యాణమై అందరు వైదికధర్మమనే జ్యోతిని ఎప్పటికిని వెలిగిస్తూవుండవలెనని బోధించిరని రి. ఆర్యవీరుని ప్రబోధగీతమును చదివి వినిపించిరి. దానిలో దీపావళిరోజు దీపములు వెలిగించుకొని ధనపూజలుచేయుటలో లాభమేమి? ఆత్మజ్యోతిని వెలిగించి బెంగాల్‌లో ఆకలిమంటచే చనిపోవుచున్న ప్రజలకతోడ్పడవలసినదని బోధించుభావము౦డెను.

మంత్రిగారుతేనంపున శ్రీకోటకొండసిద్ధలింగప్పగారే కార్యక్రమమును నెరవేర్చిరి. శాంతిపాఠముతో సభముగిసెను.

స్థానిక ఆర్యసమాజమందిరములో తేది౨౩-౨౪ ఆజూరు ౧౩౫౮ ఫసలీ శుక్రవారము శనివారము సాయంత్రము ౬౦, ౬౪ మొదలుకొని రాత్రి ౧౦, ౯ వరకు వేద మహోత్సవము పై శ్రీస్వామిగారు దీర్ఘోపన్యాసముచేసిరి. ఆర్యసమాజ అవశ్యకతను, శ్రీస్వామిదయానందులవారిముఖ్యోద్దేశములను, వేదము ఈశ్వరస్వరూపములని సృష్ట్యాదియందే భగవత్ప్రేరణచే నలుగురుఋషులు నుడివిరనియు, వాటిని గ్రహించియే ఇతరదేశీయులు బాగుపడిరనియు, వాటిని వదలినందుననే మన దేశమునకీగతి పట్టినదనియు విపులముగాతెల్పిరి.

లోకకల్యాణమునకు వేదరీత్యా నడచినచేకాని తెరవులేదని ప్రతివిషయమును విజ్ఞాననిదర్శనతో దృఢపరచిరి.

భారతీయుద్ధానంతరమే మన విజ్ఞానమునకు పతనము గలిగినదనియు, మరల వేదమునుపఠించి, దానిఅర్థమును అందరికి విశదీకరించి లోకకల్యాణమును గావించవలయుననిరి. బ్రహ్మచర్యాశ్రమముయొక్క ప్రాముఖ్యమును విపులముగా తెల్పిరి. గృహస్థ, వానప్రస్థ సన్యాశాశ్రమములను కూడ విపులీకరించిరి. మంత్రిగారి కృతజ్ఞత, ప్రధానిగారి శాంతిపాఠముతో సభ ముగిసెను. రెండోరోజు విద్యార్థులేగాక గౌరవనీయులుకూడ విచ్చేసిరి.

కాలస్థితి

కొన్నిరోజులనుండి వర్షాలుమాత్రములేవు. అచ్చటచ్చట మలేరియాచే బాధపడే రోగులగపడుచున్నారు. దోమలు అధికమైనవి. మురికికాలవలు రోజుపరిశుద్ధము చేయుటలేదు. గింజలధరమాత్రము తగ్గలేదు. రోజు బుడ్డధర హెచ్చుచున్నది. కొన్ని వార్డులలో అమవాస్యరాత్రులలో సైతము ల్యాంపులుంచడములేదు.

ఆంధ్రోద్యమస్థితి

ఆంధ్రజిల్లాసంఘమున ఇంతవరకు పూర్వపుసభ్యులనుండికూడ చందాలు వసూలుచేయలేదు. క్రొత్తసభ్యులను ఏర్పాటుచేయలేదు. ఈజిల్లాకు ఒకప్రచారకునిగూడ నియమించలేదు. సంవత్సరముపాటుగున రెండుమూడు పర్యాయములైన జిల్లాసంఘ సమావేశములేదు.

స్మశానసంఘం

నేడురేపు స్మశానసంఘమొకటి బయలుదేరినది. శ్రీ టి. శంకరరావు వకీలు కార్యదర్శిగను, పి. నరసింహారావువకీలుగారు సహకార్యదర్శిగను, ఏర్పాటుఅయినారు.

విజ్ఞాననికేతనము ఖమ్మంమెట్టు దీపావళిభిక్షలు

వాడుకగా ఈ సంవత్సరముగూడా దీపావళి భిక్షలుఅర్జించినాము. డెబ్బదిమూడు రూపాయిలు రొక్కం. పదునొకరూపాయిలు వాగ్దానాలు, మొత్తం ౧౨౪ రూపాయీలుల్లభించినవి. గతసంవత్సరముకన్న ఈసంవత్సరం ౩౫ రూపాయిలు అధికంగాలభించినవి. దాతలందరికి నికేతనపక్షమున కృతజ్ఞతావందనములు.

కోదాటి నారాయణరావు కార్యదర్శి

ఖమ్మంవార్తలు

శ్రీనరసింగ్‌ప్రసాదుగారి మరణము

(స్వ. వి.) ఖమ్మం ౨౫ అక్టోబర్

నిన్న తెల్లవారుజామున దాదాపు ౪గంటలకు స్థానిక యువకప్రముఖులగు శ్రీనరసింగ ప్రసాదుగారు తన ౩౫వఏట, ఖమ్మంమెట్టులో స్వగృహములో అకాలమృత్యువువాతబడినారన్న విషయము పురజనులలోఆనేకులకు సంతాపము కలుగజేసినది. శ్రీనరసింగప్రసాదుగారు ఖమ్మంమెట్టులో దాదాపు పదిసంవత్సరములనుండి జరుపబడుచున్న హరిజనసేవకుల మూలకారకులు, సంఘసంస్కరణ జీవితకాలమున నిర్వాహకసభ్యులు, వైదిక ధర్మమందు వీరికిగలభక్తిశ్రద్ధలు అపారము. మాఖమ్మంమెట్టులో ఆర్యసమాజమునకు పట్టుగొమ్మ.

(స్వ. వి.)

ఖమ్మములో కళారాధకమండలివారిచే అక్టోబరు ౨౪రాత్రి నవాబుటాకీసుహాలులో "అపోహ" అను సాంఘిక నాటకము ప్రదర్శింపబడెను. నాటకముఖర్చులుపోగా రూ.౨౫ మిగిలెను.

పైరుల నష్టము

(ఒ.వి.) సూరుపల్లి, అజూరు ౨౮

ఈసంవత్సరమువ్యవసాయదారులకు సరియైనవర్షములులేవు. తుప్పడువర్షములకు పునాస విత్తనములు వేయగా అరుఅణాలపంటపండినది-వేరుశెనగ చెట్టు పీకేకాలమందు సరియైనవర్షములులేక సగముకాయ భూమిలోపోయినది. రైతులు భూమిని దున్ని త్రవ్వుటకష్టపడుచున్నారు. ఇకవరిపంట, ఆశ్లేష, మఘలలోనాట్లుపోసి ఉత్తరలోనాట్లువేయగా వరికి తెగుళ్లుతగిలినవి. కొన్నిటికిలొట్టపోగమంతగిలికొన్ని భూములకు రూపాయికిరెండుఅణాలపంటకూడ లేదు. మిగతవి నాలుగుఅణాల పంటపండవచ్చును. కావున,పభుత్వమువారు చిన్నరైతులపైదయవలంచి కొంతమాఫీ ప్రసాదింపగలరని వేడుకొనెనది.

మాగ్రామమందు రాత్రిళ్లు చిరుతపులి సంచారముచేయుచున్నది. ఐదేండ్లవాని పదియేండ్ల బాలికను ఎత్తుకొనిపోయినది.

జయంతి

(ఒ వి.)

జోగిపేటలో ౨౩-౧౦-౧౩౫౮ సరియగు కార్తీకశు౧ ఆదివారమునాటిరాత్రి ౯-౩౦ గంటలకు శ్రీ జోగినాథాంధ్రగ్రంథాలయమున శ్రీయుత టి.రుద్రప్ప హైకోర్టువకీలుగారి అధ్యక్షతలో గాంధిమహాత్ములవారిజయంతి మహావైభవముగాజరుపబడెను. ప్రథమమున యం-విద్యాప్రకాశముగారు ఈశ్వరప్రార్థనచేసిరి. తరువాతపలువురుయువకులు ఉపన్యసించిరి. ఉపన్యాసకులు బెంగాల్ క్షామమును గురించి చెప్పిరి. సభశాంతిపాఠముతో ముగింపబడెను.

విద్యాభివృద్ధికై యత్నము

(ఒ. వి.)

కూనారం (తాలూకాసుల్తానాబాదు) అజూరు ౨౯.

ఇచ్చటి ఆబీపంట బూజితెగులుగం, రాగిగోల్ అనురోగములచే పాడైపోయినది- (౨) అణాల పంటకూడ లభించుఆశలేదు-

ఈగ్రామంలో ఒకసర్కారి ప్రాథమిక పాఠశాలవున్నది. డి-మల్లేశగారు రెండుమూసములనుండి ఈబడివిద్యార్థులు ప్రతిసెలవుదినమునాడు విద్యాభివృద్ధివిషయమై ఒకపాటపాడుచు గ్రామములో తిరుగుచున్నారు. ఈపల్లెటూరువారికి చదువుయందుయిష్టముకలిగించుటకై బడిపంతులుగార్లు అనేక ప్రయత్నములుజేయుచున్నారు. చ౧౦ ఆజూరు సబ్ ౧౩౫౮ దు "వృద్ధిమార్గము"అను నాటకంను బడిపిల్లలుఆడినారు, తర్వాత చ౧౧ఆజూరు సబ్ ౧౩౫౮నాడుకూడ ఆదేనాటకంఆడిరి- దీనిని చూచుటకైవచ్చినమొకద్దంపటేలు,పట్వారిమొదలగువారలు విద్యార్థులకు ఇనాములు ఇచ్చిరి-

ఆం. రా. కాం. మ. స్థాయిసంఘ నిర్ణయములు

వీ. (౧౫) ఉస్మానియా విశ్వవిద్యాధికారులు ప్రస్తుతము అవలంబించుచున్న విధానమువలన, పరీక్షలలో ఉత్తీర్ణులయ్యే వారిసంఖ్య ప్రతిసంవత్సరమునకు తగ్గుచూవుండుటయు, క్రమశిక్షణపేరుతో విద్యార్థులయొక్క మానసికవికాసమునకును, విజ్ఞానాభివృద్ధికిని ఆటంకములు కలుగ జేయుటయు, జరుగుచున్నదని ఈసభవారు అభిప్రాయపడుచున్నారు.

ఈ రాష్ట్రము యొక్క ఉన్నతిరాష్ట్రియులైన సాంకేతిక నిపుణులు, పారిశ్రామికులు, విద్యాధికులు అనేకులు అవసరమగును. రాష్ట్రాభివృద్ధికి విజ్ఞానవంతముగా కృషిచేయుటకుతగిన ప్రజ్ఞావిశేషములు కలుగుటకుగాను, ప్రజలనిత్యజీవితసమస్యలతో విద్యార్థులు తమవిద్యార్థిదశలో సంబంధముపెట్టుకొనుట యవసరము. అక్రమనిర్బంధాలవలన విద్యార్థులు మానసిక పతనము కలిగి వారిలో నిస్పృహత్వము కలుగుతుంది. విశ్వవిద్యాలయాధికారులు విద్యార్థులపై నానాముఖముల నిర్బంధములను ప్రయోగించుచు అమలులోనికి తెచ్చిననియమాలు అభివృద్ధినిరోధకముగాను, ప్రాథమిక స్వత్వాలకు భంగకరముగాను, అవమానకరముగానుఉన్నవి. కాబట్టి

౧ విద్యార్థులపైని అక్రమనిర్బంధాలను విధించే ఇప్పటినియమావళిని వెంబనేరద్దుపరచి రాష్ట్రముయొక్క విశ్వవిద్యాలయాలలో ప్రముఖపాత్రనునిర్వహించు, ప్రజావిద్యావిజ్ఞాన,సైనిక, సాంస్కృతిక కలుగుటకు, అనుకూలవాతావరణము కలుగజేయుచుండవలయుననియు,

౨ విద్యార్థులకు ప్రాథమికసత్వముల నివ్వవలయుననియు, విశ్వవిద్యాలయవిద్యార్థియూనియనును పునఃస్థాపితము చేయవలయునని యు,

(౩) పరీక్షలోను ఫీజులసంఖ్యను తేల్చేవిధముంతో అవలంబించుచున్న కార్యక్రమమును తొలగించవలయుననియు,

(౪) బ్రిటిషుఇండియాలో అమలుజరుగుచున్న ప్రకారము సంవత్సరములో రెండుసార్లు పరీక్షలు ఏర్పాటుచేయవలయుననియు, పరీక్షలో విషయవిభాగవిధానము (Subject system) ను అమలుపరుచవలయుననియు, ఈసభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

వీ. (౧౬) నిజాంరాష్ట్రములో ఆహారసమస్య నానాటికి తీవ్రమగుచున్నది. ఈసంవత్సరముసకాలములోవర్షములేక పలుప్రాంతముల తీరిపడావపరిస్థితులున్నవి. అనావృష్టి, అతివృష్టి వలన, పునాస,సజ్జ, జొన్నమొదలైనపంటలు దెబ్బతిన్నవి. మహబూబునగరం, నల్లగొండ, రాయచూరు జిల్లాలలోనికొన్ని ప్రాంతాలయందు గతసంవత్సరమునుండి క్షామపరిస్థితులున్నవి. పట్టణప్రజలు ముఖ్యముగా పేదవారు, కార్మికులు, అధికధరలవల్ల విపరీతకష్టాలపాలగుచున్నారు. ధాన్యపుధర నానాటికిపెరుగుట, మధ్యతరగతిప్రజలకు అందుబాటులో లేకుండా పోవుచున్నది. ఈపరిస్థితులలో ఈసంవత్సరముసకాలములో వర్షాలుకురియక పోవడముచేతను, పునాసపంటలకు సంభవించినసష్టమువలన పరిస్థితులుమరి తీవ్రరూపముదాల్చు సూచనలున్నవని ఈసభవారభిప్రాయపడుచున్నారు.

కోలుకొలుపరిస్థితులీవిధముగా విషమించుచున్నను, బెంగాలురాష్ట్రములోని, సోదరదేశీయుల బాధలు,మరణాలు వినవచ్చుచున్నను, అవసరమగుచర్య ప్రభుత్వమింతవరకు తీసికొనలేదని చెప్పుటకు ఈసభవారు చాలావిచారించుచున్నారు.

ఒక సంవత్సరముక్రిందట హైదరాబాదునగరములోమరియుకొన్ని ఇతరపట్టణాలలో ధరలకంట్రోలు, చౌకదుకాణాలు నామమాత్రావశిష్టములైనవి. రైతుల ధాన్యంసొమ్మునుండి చందాలు గ్రహించి చాలాకొద్దిపట్టణాలలో మాత్రమే చౌకదుకాణాలు పెట్టబడినవి. అవిగూడసరిగా నడచుటలేదు. అన్నిపట్టణాలలో ఇదిసూచవలేదు. పట్టణాలలో గ్యాసునూనె పంచదార పంచెలు మొదలగు అనేక ఆవశ్యకవస్తువులు దొరకుటలేదు. ప్రజలకు సరిగా అందుటలేదు. గ్రామప్రజలకు సరిగాఅందుబాటులో లేకుండాపోవుచున్నది.

హైదరాబాదు కస్టోడియల్ కార్పొరేషన్ ద్వారా ధాన్యసేకరణవిషయములో చాలా అక్రమములు జరుగుచున్నవి. ఇంతవరకుస్థిరమైన కనీసపుధరలు లేకపోవుటవలన, స్టాకుదారులుతమ అవసరాన్ని ఉపయోగించి రైతులబలవంతపెట్టుచు తక్కువధరలకే కొనుచున్నట్లు వార్తలు వచ్చుచున్నవి. గ్రామాలలో ధాన్యసేకరణలో గ్రామ అవసరాలను చూడకుండా ఖరీదుచేసిన, కొన్ని ప్రాంతాలలో ధాన్యము నుండి కొంచెమైనా కొన్నిచోట్ల సరిగా జరుగుటలేదు. కొన్నిజిల్లాలలో కస్టోడియల్ కార్పొరేషన్ ఏజంట్లు కొంతమంది సాహుకార్ల వద్దకొంటూ, ఆదేధరలను, ఇతరవర్తకులు రైతుల వద్దకొనుటకు నిరాకరించుచున్నారు.

ఏవిధముగా ఈకార్పొరేషను ఏవిధముగా కొన్నధాన్యమెంత? ఎంతనిల్వయున్నది? ఎంత ఎగుమతిచేయబడెను? ప్రభుత్వం ఏదితెలుపక పోవుటచే ప్రజలలో నానాఅనుమానాలు కలిగించుచున్నవి. ఆహారసమస్య పరిష్కారములో ప్రజల వివిధసంస్థలు పక్షాలసహకారము తీసుకొనుటకు ప్రభుత్వము ప్రతిఘటించుచున్నను. ఆచరణమాత్రము ఇంకనువిరుద్ధముగా జరుగుచున్నది. ఆహారసమస్యనుగురించి చేయవలసిన ఏర్పాట్లనుగూర్చి ప్రజాప్రతినిధులతో చర్చించుట ఇంతవరకుజరుగలేదు. అంతేకాక జిల్లాలలో అధికారులు ప్రజాప్రతినిధులతో చర్చించుటను నిరాకరించుచున్నారు. ప్రజాసహకారం లేకుండా పెట్టినలేవునింగు పద్ధతులు చాలా లోపభూయిష్టమగుటచే ప్రజలలో లేవునింగునువ్యతిరేక అభిప్రాయ మేర్పడుచున్నది.

ప్రభుత్వముయొక్క ఈ అసంపూర్ణ ప్రయత్నాలవల్లనిల్వజేసి అధిక లాభములు పొందు వారిప్రయత్నములు అరికట్టబడుటలేదు. నిల్వ వ్యాపారస్థులకు అధికలాభాలు పొందేవారికి పూర్తిగా స్వేచ్ఛలభించినది, ధరలకంట్రోలు లేకపోవుటచే క్రమంగా ధరలు పెరిగినవి. ప్రజలసహకారం తీసుకొనపోవడం వలన నిలువస్టాకులు ప్రభుత్వం స్వాధీనముచేసికొని ప్రజలకందుబాటులో అందజేయలేకపోవుచున్నది. అందువల్లపరిస్థితులు నానాటికి విషమించుచున్నవి. ధరలధికమగుచున్నవి. పట్టణపేదలు, గ్రామాలలో పెద్దరైతులు, కూడ వ్యవసాయకూలీలు ఎన్నియోరోజులు ఉపవాసములుగడపవలసివచ్చుచున్నది.

ఈపరిస్థితులను ఈవిసంగానేయుండ నిచ్చినచో త్వరలోనే అతిప్రమాదకరమైన పరిస్థితులేర్పడుట నిశ్చయము కనుక ఈసభవారు ప్రభుత్వాన్ని ప్రజలను హెచ్చరించుచున్నారు. అట్టిపరిస్థితులు రాకముందే తగుచర్యలు తీసుకోవలయుననియు, క్రిందనిచ్చినవివిధసూచనలను అంగీకరించి ఆహారసమస్య నుపరిష్కరించుటకు వెంటనే పూనుకోవలయునని యు, ఈసభవారుకోరుచున్నారు.

ఇటీవల భారతప్రభుత్వమువారు ఆహారసమస్యల నుపరిష్కరించుటకై అఖిలభారతదేశమునకువర్తించునట్లు ఈ క్రింది మూడు తీర్మానములగావించి యున్నారు,

౧ రైతువల్లసర్కారువారు మధ్యస్థులు లేకుండా నేరుగా ఆహారధాన్యముల కొనుట.

౨ రేషనుము... ప్రవేశపెట్టి అమలుపరచుట.

3 ముఖ్య పట్టణాలలో భుక్తి పరిమితి నిర్ణయించుట.

ఇపుడు ఈవిధానమును మన రాష్ట్రమందును ప్రభుత్వమువారు అమలులో పెట్టబోవుచున్నారు. అందుకై తగిన ప్రయత్నములు జరుగుచున్నవి.

కనుక పై విధానము తృప్తికరంగా కొనసాగుటకై ఈసభవారు క్రిందిసూచనలను గావించుచున్నారు.

౧ రాష్ట్రముయొక్క ఆహారావసరముల పరిమితిని ప్రజాప్రతినిధుల సహకారంతో సరియైనపద్ధతి పైనిర్ణయించి ఆయా అవసరములను పూర్తిచేయుటకు తగినధాన్యసరకులను నిలువజేసుకొని ఎక్కువభాగమును మాత్రమే ఇతరప్రాంతాలకు ఎగుమతిచేయవలయును.

౨ గ్రామాలలో నేరుగా రైతులవద్దనుండి ఖరీదుచేయునపుడు ఆయా గ్రామాదుల స్థానికావసరములు అనగా మరలపంటలువచ్చువరకు కావలసిన విత్తనములు వ్యవసాయోపయోగనావసరములకు తగినధాన్యములనువదలివేసి మిగతధాన్యమునే ఖరీదుచేయవలయును.

3 రైతులవద్ద ధాన్యమును ఖరీదుచేయునపుడు రైతులకు న్యాయమగుధరల నిర్ణయింపవలయును. ప్రస్తుతముధరలు పెరిగినపరిస్థితి ... నిసదినాభివృద్ధి జెందుచున్న వ్యవసాయవ్యయములకును, ఇతరజీవితావసరములధరలు పెరిగిపోవుచుడుటయు గమనించుటే కాక యుద్ధమునకుపూర్వమునుండియే వ్యవసాయకులగురిఅయ్యియుండిన ఆర్థికసంక్షోభమును కూడ దృష్టియందుంచుకొనవలెను. ఇదేపద్ధతి అవలంభించుట ఎక్కువధాన్యములపండించుట ఉద్యమమునకుమిగుల సహకారియగును.

(౪) పట్టణములలో రేషనింగులేక భుక్తి పరిమితిని నిర్ణయించుటలో జనులయొక్క ఆదాయమునుగాక, మానవావసరములను దృష్టియందుంచుకొని పరిమితిని నిర్ణయించవలయును. రోగులు, పిల్లలు, వృద్ధులు, కార్మికులు ఇతర దేహపరిశ్రమతో కూడుకొనిన వృత్తులుగలవారు తగినఆహారావశ్యకతను వారికలభించునట్లుగుర్తించి పరిమితిని నిర్ణయించవలయును

(౫) నగరపట్టణాలన్నింటిలో పేదప్రజల సౌకర్యార్థం చౌక ఆహారడిపోలను ప్రభుత్వమువారు ఏర్పరచి ఈడిపోలద్వారా నెలకు ఒక్కొక్కరికి కనీసము రుగ్గు. ఆధారముగల కుటుంబములన్నిటికిని రేషనింగుపద్ధతిద్వారా ధాన్యమును సప్లయి చేయవలయును. ఈడిపోలకవసరమగు ఖర్చులు ప్రభుత్వమే భరించవలయును

(౬) ఆహారకొరతఏర్పడిన గ్రామాలకు గ్రామాలలో లైసెన్సుపొందిన వర్తకుల సహకారడిపోల ఆహారకమిటీల ద్వారా ధాన్యమును ప్రభుత్వము పంపిణీచేయవలయును

(౭) కస్టోడియల్ కార్పొరేషన్ ద్వారాగాని లేక ఇతర ఏజన్సీల ద్వారాగాని ప్రభుత్వము రుధాన్యముల నుకొనుక ధానమును, ఏ లెవీలమొదలైనవియును, ఎంత ఎగుమతిచేయబడినదియును. మున్నగు విషయములను స్పష్టపరచుచు కనీసముప్రతి నెలకొకసారి ప్రజలకు తెలియుటకై ఒక ప్రకటనగావించవలయును.

(౮) క్లిష్టమైన ఆహారసమస్యను పరిష్కరించుటలో ప్రజలకు, ప్రభుత్వానికిమధ్య సహకారం ఉండుటకై కేంద్రంలోను జిల్లా, తాలూకాకేంద్రాలలోను, ప్రజాసంస్థల ప్రతినిధుల మెజారిటీగల ఆహార కమిటీలను ఏర్పరచవలయును.

(౯) ప్రభుత్వముతోబాటు ప్రజలుకూడ ఈ క్లిష్టపరిస్థితులలో తమవిధ్యుక్తధర్మములను గుర్తెరుగుట ఆవశ్యకము. కావున ఈసభవారు ప్రజలను ఈక్రిందివిషయములనుపాటించుటకై హెచ్చరించుచున్నారు

(౧) ప్రజలు తమఆవశ్యకతలను అధికయోక్తిగా చూపించి అధికముగా సరకులుపొందు ప్రయత్నముచేయుట స్వార్థపరత్వముతోకూడుకొన్నది, ఈవిధముగా సరకులను అత్యధికంగా దాచియుంచుకొని ప్రజలఅందుబాటులోనికి రానివ్వకుండా జేయుట సమిష్టిశ్రేయమునకు భంగకరము. కనుక ప్రజలు తమఅవసరములను వీలైనంతకట్టుబాటుతో నుంచుకొని వీలైనంతత్వరలోనే ధాన్యసంపదలనుబజారులోనికి తీసుకొనిరావలయును.

ప్రజలలోని అన్నివర్గములవారు అన్ని రాజకీయపక్షాల వారు ఐక్యమత్యముతో ఆహార కమిటీలను స్థాపించుకొని తమసమిష్టికృషిద్వారా అవసరమగు ఒత్తిడికలిగించి కార్యమును తగువిధముగాసాధించవలయును.

(౧౭) టోలుకొట్టు తమాబజారీ!

మనరాష్ట్రములో కొన్ని పట్టణాలను పల్లెలనుండివచ్చు ధాన్యపుబండ్లు, ఇతరబండ్లు, భారవాహకజంతువులు మొదలగువానిపైన బారుబర్దారి పన్నులవిధించి, అడుగడుగు అస్థానికావసరములకై వ్యయపరచుచున్నారు. హైదరాబాదునగరములో తహబజారిపన్ను ఇట్లేవసూలు చేయబడుచున్నది. ఇదిప్రజాసామాన్యమునకు బాధకరముగా నున్నది. గాన మనప్రభుత్వము వారిని తక్షణమే ఈపన్నును రద్దుపరచవలెనని యీసభవారు కోరుచున్నారు.

(౧౮)

మహాసభనియమావళిలోని సూత్రము (౩) (ఈ)ప్రకారము జిల్లాసంఘములు మహాసభ నియమావళికిమద్దతుగానుండా తమ జిల్లా సంఘముల కొరకై ఉపనియమములు సిద్ధముచేసుకొని స్థాయి సంఘమువారి అంగీకారముతో అమలుజరుపుకొనుటకు అధికారముకలిగియున్నది. ఇట్టి పరిస్థితులు దృష్టియందుంచుకొని మహాసభ కార్యక్రమమును కొనసాగించుటకుగాను, ఇదివరం కార్యకారిణీ సభవారిచే అంగీకరింపబడి అమలుకొరకు జిల్లాసంఘములకుపంపబడి నియమముల ప్రకారము చేర్చబడిన ప్రాథమికసభ్యులను, స్థాపించబడిన స్థానిక సంఘములను లేకజరుపబడిన కార్యక్రమమును ఈ సభవారు క్రమమైనదిగా అంగీకరించుచున్నారు. మరియుఈనియమములను ఈతేదీనుండి మూడుమాసములలోగా సిద్ధముచేసి కార్యకారిణీ సభవారికి పంపించవలయునని అన్నిజిల్లా సంఘములవారిని కోరనైనది. మరియుఆజిల్లాసంఘములచేపంపబడు ఉపనియమములనుఆంగీకరించుటకు ఈతీర్మానము ద్వారా కార్యకారిణీసభవారికి అధికారమివ్వనైనది.

పైవిధముగా స్థాయిసంఘపక్షమున కార్యకారిణీసభవారిఅంగీకారము జిల్లాసంఘములవారుపొందువరకు మధ్యకాలములో స్థాపింపబడు సంఘములు ఉపనియమావళిప్రకారంగా నున్నట్లుయి తెల్పమ్మంటు అంగీకరింపబడును.

జిల్లాసంఘముల ఉపనియమావళి అమలునకు వచ్చినపిమ్మట ఒక నెలవరకుకూడ ఆయాజిల్లాస్థానిక సంఘముల స్థాపనకొరకు వ్యవధినొసంగుచు ఈ సభవారు మహాసభనియమావళి (౧౮)(౨౫) సూత్రములక్రింద తీర్మానించుచున్నారు.

(౧౯)సభ్యుల ప్రయాణఖర్చులు

ఆంధ్రమహాసభ కార్యకారిణీసభ్యులకు స్థాయి సంఘసభ్యులకు ఆయా సమావేశములందుహాజర్లాని, కొందరుసభ్యులకు మాత్రము ప్రయాణ ఖర్చులు ఆ ప్రనిధినుండి ఇవ్వవలయును.

(౨౦)

దశమాంధ్రమహాసభలో మహాసభ నియమావళిలో మార్పులకు సూచనలు వచ్చియుండెను. వాటనిదృష్టియందుంచుకొని పదకొండవ మహాసభ వరకు కొత్తనియమావళినిసిద్ధంచేయుటకు స్థాయి సంఘమువారు అయిదుగురుసభ్యులుగల ఒక ఉపసంఘమున్నేర్చుకొనుము, పదకొండవమహాసభకు ముందుజరుగు స్థాయిసంఘములో ప్రవేశపెట్టవలయునని తీర్మానించుచున్నారు.

౧. శ్రీయుత కొండా, వెంకటరంగారెడ్డిగారు
౨. ,, బి. రామకృష్ణారావుగారు
3. ,, పట్టచరంగారావుగారు
౪. ,, రావి, నారాయణరెడ్డిగారు
౫. ,, కోదాటి నారాయణరావు గారు.

కార్యదర్శి.

బెంగాలు తిండికరువుకు బాధ్యులు ఇండియా, బ్రిటనుల ప్రభుత్వాలే

అ- భా. ముస్లింలీగు గౌ॥ కార్యదర్శి వాఙ్మూలము

అఖిలభారత ముస్లింలీగుయొక్క గౌరవకార్యదర్శి మగువ నవాబ్జాదా లియాఖత్ అలీఖాన్ గారును, అఖిలభారత ముస్లింలీగువారి కేంద్రకార్యనిర్వాహకసమితియొక్క అధ్యక్షులగు మహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్ గారును ఈక్రిందివిధముగా వాఙ్మూలమునిచ్చినారు:

"పరిస్థితినంతయు పరిశీలించినతర్వాత, ఈవిపత్తుకు బాధ్యులైనది రాష్ట్రీయస్వాతంత్ర్యవిధానముగాక ఇండియా, బ్రిటిషుప్రభుత్వములు సకాలానికి సరియైన చర్యగైకొనక అలక్ష్యము చేసియుండుటయే ఇప్పటి బెంగాలు విపత్తుకు, రాష్ట్రీయస్వాతంత్ర్యపద్ధతియే బాధ్యమని అమెరీగారును, ఇతర బ్రిటిషు రాజకీయముఖ్యులను చెప్పుచున్నారు. కొందరు కచ్చా బ్రిటిషు నాయకులు ఈ రాష్ట్రమునందలి జనుల దురవస్థను సాకుగాచెప్పుచు భారతీయులు స్వపరిపాలనకు తగరనిచెప్పుచున్నారు. బెంగాలులోని ఇప్పటి పరిస్థితికి బాధ్యతను రాష్ట్రీయప్రభుత్వముకు అంటగట్టువిషయమున అమెరీగారు మున్నుగువారలమాటను మేము ఏమాత్రముగాని ఒప్పుకొనము. తాముచేసినలోపములను తప్పులను ఇతరులకు అంటగట్టుట నీచము. అది బ్రిటిషుజాతికి సంప్రదాయసిద్ధమైన ఉదారతకును న్యాయబుద్ధికిని ఎంతమాత్రము తగనిది.

మతపాక్షిక వైఖరులు. సట్టా వ్యాపారము నేటి తిండికరువునకు కారణాలు

ఉస్మానియా విద్యాపీఠపు వార్తా శాస్త్రాచార్యుని వివరణ

హైదరాబాదు (దక్కను) నగరమున టౌనుహాలులో ఉస్మానియా విద్యాపీఠమువారు ఏర్పాటుచేసిన యక్స్టెన్షను ఉపన్యాసమును "భారతదేశంలో నేటి ఆహారపదార్థాల స్థితి" అనుదానిని గురించి ఆ విద్యాపీఠపు వార్తా శాస్త్రాచార్యుడగు డాక్టర్ ఆన్వర్ ఇక్బాల్ ఖురేషి గారు అక్టోబరు 3౦ తేది సాయంకాలము ఒసగుచు, క్రొత్తఢిల్లీలో జరిగిన ఆహారపదార్థాల మహాసభవారు చేసిన సూచనలను తీక్ష్ణముగా విమర్శించిరి. ఇండియా ప్రభుత్వము వారు భయపడుచు భయపడుచు, ఒక విధానానికి విరుద్ధముగా ఇంకొక విధానమును అవలంభించుచుండుట చేతనే దేశమునందు ఆహార పదార్థముల స్థితి నేటిగందరగోళపు అవస్థపట్టినదనిరి. ఇండియావంటి దేశానికి రేషను పద్ధతి తగదనిరి.

"ఇండియాలో వచ్చిన చిక్కు ఆహారపదార్థములు తక్కువగుట కాదు, వాటిని సరిగా అన్నిమూలలకును పంపించకుండుటయే అసలు చిక్కు అని వారనిరి. ఈ తప్పునకు కారణము వ్యాగనులు చాలినన్ని లేకుండుటయు ఒక రాష్ట్రముతో మరొక రాష్ట్రమునకు వ్యాపారము సాగు విషయములో ప్రతిబంధకములు కల్పించబడుటయు నైయున్నవి. ధరల కంట్రోలు, రేషను పద్ధతి—వీటివల్ల చిక్కు తొలగజాలదు. ఇండియావంటి పెద్దదేశంలో నూటికి డెబ్బది జనులు గ్రామాలలో నుందురు. అందువల్ల ధరల కంట్రోలు, రేషను పద్ధతులవల్ల చిక్కు తొలగదు. ధరల కంట్రోలు ఇదివరకే నిరుపయుక్తమైనవి. రవాణా సౌకర్యములను హెచ్చించుచు, ఒక రాష్ట్రమునుండి మరొక రాష్ట్రానికి సరకులుపోవు విషయంలో అడ్డంకులను వదలుట, ప్రభుత్వమువారు చక్కగా పర్యవేక్షణచేయుట, సట్టాబాజీని గట్టిగా అణచివేయుట, తప్పుచేసినవారలకు కట్టిశిక్షలనిచ్చుట—ఇవియే చిక్కు తొలగించే మార్గాలు.

గోధుమలకై ఇండియా ఇతరదేశాల పంటలపై ఆధారపడవలసినపనిలేదు. సాధారణ సమయములలో ఇండియాలో పండే గోధుమలలో కొంత మిగిలి ఇతరదేశాలకు పంపబడుచుండును. ఆస్ట్రేలియా నుండి గోధుమలు ఇండియాకు వచ్చుచుండును. కాని దానికంటె ఇండియానుండి బయటికి పంపబడే గోధుమలే ఎక్కువ. సాధారణంగా ఇండియాకు బర్మా, ఇండోచైనా, సయాం మున్నగు దేశాలనుండి గొప్ప లక్షలటన్నుల బియ్యము వచ్చుచుండెడిది. ఇది మనదేశానికి తటస్థించే కావలసిన బియ్యంలో నూటికి ఒకటి మాత్రమే. ఇట్లు అంత తక్కువ ఏమీలేదు. అతక్కువపడినచో జొన్నలను, సజ్జలను, రాగిని బార్లీని వాడుకొనవచ్చును. గోధుమలు పండించే ప్రదేశపు విస్తీర్ణంకంటె జొన్నలు పండించే ప్రదేశపు విస్తీర్ణము కొంచెము మాత్రమే తక్కువ. దక్షిణ హిందూస్థానంలో బియ్యము చాలా తక్కువ గాదొరికేచోట బియ్యానికి బదులు జొన్నలను వాడుదురు." అని ఖురేషిగారనిరి.

బెంగాలులో బియ్యం తక్కువ లేదనియు, పోయిన సంవత్సరము జరుగు పంట తగ్గినట్లు కాదంచుటచే బెంగాలుకు కావలసినంతకంటె ఎక్కువ వరిపంటయే బెంగాలులో పండెననియు, ప్రొఫెసరుగారు చెప్పిరి. మతపాక్షిక వైఖరులు, సట్టావ్యాపారము—ఇవి ఎక్కువగా బెంగాలులో నేటి ఆహారపదార్థాల అవస్థకు కారణాలనిరి. (ఒ-ప్రె)

ప్రభుత్వపు ఆహార విధానం

ఆర్థిక మంత్రిగారి ఉపన్యాసము

నవంబరు 3 తేది మధ్యాహ్నము హైదరాబాదు (దక్కను) నగరమున ప్రభుత్వార్థిక శాఖ యొక్క కార్యాలయమున ప్రభుత్వపు ఆహార విధానమును గురించి జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో భూశాఖామంత్రి గిరిస్టన్ గారిచ్చిన ఉపన్యాసంలోని విషయాలు ఇదివరలో తెలుపబడియుండెను.

ఆసభలో ఆర్థికశాఖమంత్రి గులాంమహమ్మదుగారు ఉపన్యసించుచు, మధ్యన వారినడిగిన ప్రశ్నలకు సమాధానములిచ్చుచు ఈ క్రింది విషయములను తెలిపిరి.

ప్రజల అభిప్రాయమును తెలిసికొనటకుగాను ఆహారపు సలహా సంఘమును ప్రభుత్వమువారు ఏర్పాటుచేసినారు. కాబట్టి ఆ సంస్థ నేరుగా మ. ఘ. వ. ప్రభువుగారికే బాధ్యమైనది. ప్రభువుగారికే అన్ని అధికారములు యుండును. అందువల్ల ఆహారపు సలహా సంఘములోని సభ్యులు ఏమి జేయవలెనో, ఏమిచ్చయరాదో ప్రభుత్వము వారికి ఆజ్ఞాపించు అధికారమును కలిగియుండుటకు వలనుపడదు.

హైదరాబాదులో ఈ దేశంలోని ఇతర ప్రదేశాలలోకంటె ఆహారపరిస్థితులు చాలా మేలుగానున్నవి. మొత్తంమీద పైరులు సంతృప్తికరంగా నున్నవి.

హైదరాబాదునుండి కొన్ని ఆహారపదార్థములను ఇతర ప్రదేశాలకు పంపించుటకు మ. ఘ. వ. నిజాంగారి ప్రభుత్వము ఒప్పుకొన్నది. కాని ముందుగా హైదరాబాదు అవసరాలకు చాలినంత పోను తక్కువదానినే పంపించెదరు.

ఇప్పుడు పత్రికలవారలు లేనిపోని రాజకీయ వివర్శలను లేపరాదు. బెంగాలులో ఇట్టి రాజకీయ చర్చలవల్లనే పరిస్థితి అధ్వాన్నమైనది. ఆహారపదార్థములు అందరికిని సరిగా పంపక మగునట్లు చూడవలసినవిధి ప్రభుత్వమువారిదన్నరు. అందువల్ల పత్రికలవారలు ఈ విషయంలో రాజకీయ విమర్శలను మాని ప్రభుత్వము వారికి తోడ్పడవలెను.

ఆర్థికమంత్రిగారు భూశాఖా మంత్రిగారితో ఆలోచించి ఆహారపు సలహాసంఘానికి తోడ్పడుటకై ఒక చిన్న పత్రికా ప్రతినిధుల సంఘమును ఏర్పాటు చేసెదమని ప్రకటించిరి.

సభ్య వరకొందరు ప్రముఖ పత్రికారులుకూడ వచ్చియుండిరి. సభాకార్యక్రమానంతరము అందరును టీపార్టీ సేవించిరి.

అరబ్బురాజ్యాల ఫెడరేషను ఆలోచనలు

అరబ్బురాజ్యాలన్నియు ఒక ఫెడరేషనుగ ఏర్పడు విషయమై ఈజిప్టులోని కైరోనగరమందు ఈజిప్టు, ఇరాకు, ఇరాను, అరేబియా రాజ్యముల ప్రతినిధులు ఆలోచనలను చేయుచున్నారు. అవి ఇంకను సాగుచున్నవి.

స్పెయినులో ఫ్రాంకోగారిపై కుట్ర

స్పెయినులో ఫ్రాంకోగారి నియంతృ పరిపాలనవిధానమును కూలద్రోసి ప్రజాప్రభుత్వవిధానమును ఏర్పాటు చేయుటకై కుట్రలు జరుగుచున్నవని అక్టోబరు 3౦ తేదిన జర్మను న్యూస్ ఏజన్సీ ప్రకటించినది

యుద్ధానంతరము యూరోపులో కమ్యూనిజం వ్యాప్తి

ఈ యుద్ధానంతరము యూరోపు ఖండమంతటను రష్యావారి కమ్యూనిజం పద్ధతి వ్యాపించుటకే అవకాశమున్నదని అమెరికా శాసనసభలోని ఒకశాఖయగు సెనేటులో సభ్యుడైన వీలర్ గారు అక్టోబరు 3౦ తేదిన వాషింగ్టను నగరములో చెప్పినారు.

అమెరికాలో బొగ్గుగనులసమ్మె

అమెరికాలో బొగ్గుగనుల కార్మికుల సమ్మె పదునాలుగు రాష్ట్రాలకు వ్యాపించినది. కనడాలోను కార్మికులు సమ్మె చేయనిశ్చయించినారు

రూజ్వెల్టుగారు అమెరికాలో బొగ్గుగనులను ప్రభుత్వము వశపరచుకొనునట్లు ఆజ్ఞాపించి కార్మికుల సమ్మెను పరిష్కరించుటకు అధికారిని ఏర్పాటు చేసినారు. కార్మికులందరును వెంటనే నవంబరు 3 తేది నాటివరకు తమగనుల పనులలో చేరవలసినదని ఆజ్ఞాపించినారు. యుద్ధంలో శత్రువు వచ్చి మీద పడుచుండ గనులపనిని ఆపియుంచవీలు లేదనినారు. కొంతకాలంనుండి అమెరికాలో గనులలో అమెరికావారికి యుద్ధావసరములకు కావలసినంత బొగ్గును తీయుచుండుట లేదని రూజ్వెల్టుగారు ఫిర్యాదును వెలిబుచ్చినారు.

అమెరికాలో రెండు అర్జెంటైను బ్యాంకులపై నిషేధాజ్ఞ

అమెరికాలో అర్జెంటైనా వారి బ్యాంకులనుండి డబ్బు పుచ్చుకొనరాదని అమెరికా ప్రభుత్వము ఆజ్ఞ చేసినది. ఇందువల్ల అర్జెంటైనా వారు నాజీలు ఆర్థికసహాయము పొందుటకు అవకాశము లేకుండపోవుచున్నది. ఎందుకనగా ఇప్పుడు అర్జెంటైనా రాజ్యము నాజీలకు ప్రతినిధులుగా సంచరించుచున్నది. ఆ రాజ్యములో నాజీ ప్రతినిధులు చాలామంది ఉండి జర్మనీకి ఉపయోగించే పనులను రహస్యముగా జరుపుచున్నట్లు కొన్ని నిదర్శనములు బయటపడినవి.

కాశ్మీరములో జాగీర్దారులకు రేషను

కాశ్మీరసంస్థాన ప్రభుత్వమువారు ఆహార ప్రకటనలో సలహాసంఘమువారి సలహాననుసరించి ఆ సంస్థానములోని జాగీర్దారులు తమ పైరులను ఆ సంస్థాన ఆహారపు ఖజానాకు యివ్వవలెననియు, జాగీర్దారులు సాధారణ ప్రజలవలెనే రేషను ప్రకారము ఇచ్చే దానిని పొందవలెననియు ఆజ్ఞాపించినారు.

ఎనిమిద సారి జైలుపాలై[illegible]

అమృతసరులో అక్టోబరు 30 తేదిన స్పెషల్ రైల్వే మేజిస్ట్రేటుగారు బియాజ్ ఖురేషీ గారు దానకాయను యూరోపియనుకు కన్యా లేసర్ స్టేషనులో మొదటితరగతి ప్రయాణీకులు రైలుబండిని ఎక్కబోవు సమయమున వారు ఆ పెట్టెనుండి ఒక భారీ యునిఫారంపై నగదు బ్యాంకు డ్రాఫ్టులను దొంగిలించెను. నేరమునకై ఆరునెలల శిక్షను విధించెను. దాసన ఇదివరలో ఏడుసార్లు జైలనుభవించెను.

****

క్రొత్త వైస్రాయిగారికి రేషన్

ఇండియాదేశపు క్రొత్త వైస్రాయిఅగు లిన్లిత్గో గారు కుటుంబముగా ఇంగ్లాండునకు క్రొత్తవైస్రాయి వేవెల్ గారిని ఇంగ్లాండునుండి తెచ్చినవిమానములోనే చేరుకొన్నారు. చేరుకొన్న వెంటనే వారు తమకుకావలసిన సామగ్రులను కొనగలుగుటకై రేషను చిట్టీని, తమకు గుర్తుపట్టుగల చిట్టీని సంపాదించుకొనవలసివచ్చినది.

****

బెంగాలుకష్టములు బ్రిటిషు పాలనకే కళంకము

జిన్నాగారి విమర్శ

అఖిలభారత ముస్లింలీగు అధ్యక్షుడగు జిన్నా గారు బెంగాలుకష్టములను గురించి "ఈ చిక్కులకు ఎవరు కారకులైనను, అవి ఈ దేశములో బ్రిటిషు పరిపాలనకు పెద్దకళంకము కాబట్టి వాటిని వెంటనే తొలగించవలెను." అని అభిప్రాయమును తెలిపినారు.

తల్లియు, బిడ్డయు కలిసి మరణించుట

బెంగాలులో జమాల్పూరులో అక్టోబరు 2౭వ తేదిన బస్సీబజారులో ఒక ముస్లింతల్లియు, ఆమె రొమ్ముపై ఆమె యొక్క అయిదేండ్ల కూతురున్ను చచ్చిపడియుండిరి.

హైదరాబాదు రేడియో తెలుగు కార్యక్రమం

రోజూ రా... ౭౫నుండి ౭—౫ నిమిషాల వరకు తెలుగులో వార్తలు వినిపించబడును. ప్రత్యేకదినాల కార్యక్రమము క్రింద తెలుపబడినది.

మంగళవారం 9వ తేది నవంబరు నాడు సాయంత్రం 7౦ ౫నుండి ౭౫ వరకు సంగీతం; టాకీలఉత్పత్తి (శాస్త్రదృక్పథంతో) నిర్వాహిన శ్రీనాగరాజా గారు: సంగీతం.

శనివారం ౧౩వ తేది నవంబరు నాడు సాయంత్రం ౭౦ ౫నుండి ౭౫ వరకు సంగీతం; కర్ణాటక సంగీతం (ప్రసంగం) — కుమారి నక్షత్రంగారు; సంగీతం.

మంగళవా ౧౬వ తేది నవంబరు నాడు సాయంత్రం ౭౦ ౫నుండి ౭౫ వరకు సంగీతం; కథానిక— శ్రీమతి అహల్యాదేవిగారు; సంగీతం.

శనివారం, ౨౦వ తేది నవంబరు నాడు సాయంత్రం ౫నుండి ౭౫ వరకు సంగీతం; యుద్ధసమయంలో మితవ్యయం—శ్రీ మొ. ఖాసింఖాను; సంగీతం

మ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

నోటీసు

అచ్చువేయబడిన టిక్కెట్లు కొన్ని ప్రదేశములకు లేకపోవుటచే, ప్రయాణీకులకు పెద్దవేగాని పిల్లవేగాని, సాదా కాగితముపై టిక్కెట్లు వ్రాసి ప్రస్తుతము యివ్వబడుచున్నవి.

1 డిశంబరు 1943 నుండి, అట్టి టిక్కెట్లే 5 గురు ప్రయాణీకులకంటె మించని పార్టీలకు గూడ యీ క్రింది నియమములకు లోబడి యివ్వబడును.

1. ఆ పార్టీవారు ఒకే రైలులో ఒకే తరగతిలో ఒకే ప్రదేశమునకు ప్రయాణం చేయవలయును.
2. పార్టీలో పిల్లలు పెద్దలు కలిసి యున్నట్లయిన, పెద్దలకు ప్రత్యేకముగాను పిల్లలకు ప్రత్యేకముగాను, సాదా టిక్కెట్లే యివ్వబడును.
3. పార్టీలో స్త్రీలు పురుషులు కలిసియుండి, స్త్రీలు, ప్రత్యేక స్త్రీల డబ్బాలో ప్రయాణము చేయదలచినయడల స్త్రీల పార్టీకి వేరు, పురుషుల పార్టీకి వేరుగా టిక్కెట్లు యివ్వబడును.
4. పార్టీలలోని వ్యక్తులు ఒక్కొక్కరు ప్రత్యేకముగా మధ్యలో ప్రయాణము నాపుకొనజాలరు. పార్టీయంతయు కలిసి ఆపుకొనవచ్చును.
5. పార్టీయందలి వ్యక్తులు ప్రయాణముచేయుట మానుకొన్నయెడల యిట్టి సాదా టిక్కెట్టుయొక్క పైకము వాపసు యివ్వబడదు.

1-11-1943 సికింద్రాబాదు } చీఫ్ కమర్షియల్ మేనేజరు —సహి

చందా వివరాలు
సంవత్సరము చందా 8 హాలి రూపాయలు
ఆరు నెలలకు „ 3-10-0 „
బ్రిటిషిండియాలో సంవత్సరానికి కల్దారు
విడి ప్రతిక 0-1-9
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 18 — No 301 | Published on every Monday and Thursday Hyderabad Dn | 8 11—1948

రైతులు ధాన్యం సరాఫరు కమ్మవలెను

ఆజ్ఞలను మీరితే మూడేండ్ల జెయిలు

అవసరంపడితే సాముదాయిక జుర్మానాలు

హైదరాబాదు రక్షణ నియమాల క్రింద "సమిష్టిపై తిండిధాన్యాలను వసూలు చేయుట కాజ్ఞ

ము-ఘ-వ-నిజాంగారి ప్రభుత్వసభ (బాబెహుకూమత్) యొక్క అధ్యక్షులవారు హైదరాబాదుర క్షణనియమాలలో ౨౨-వ దేలను దానివల్ల తమకుగల అధికారములనువినియోగించి "సమిష్టిపైతిండిధాన్యములవసూలుకైఆజ్ఞ,1357ఫ." అనుఆజ్ఞనొకదానిని జారీచేసినారు.

(1) ఇది ప్రభుత్వసభాధ్యక్షులవారు ఎప్పుడు ఎక్కడెక్కడ ఎప్పటెప్పటినుండి అమలులోరా గలదని తెలుపుదురో అప్పుడుఅక్కడక్కడ, అప్పటప్పటినుండి అమలుకు రాగలదు.

(2) సందర్భమునుబట్టి వేరేఅర్థము కానంతవరకు ఈఆజ్ఞలో "తిండి ధాన్యము" అనుమాటకుఅర్థము వరి, బియ్యము, గోధుమలు, జొన్నలు, సజ్జలు రాగి, ఇంకను తక్కినమిల్లెట్ ధాన్యాలు.

"గ్రామసమితి" అనగా గ్రామాధికారులును ఆజ్ఞయొక్క అవసరములకొరకై తహసీల్దారుఅభిప్రాయములో గ్రామాధికారులుఅయినట్లుగ తక్కువ లేకుండ ఎన్నుకొను ఆగ్రామ పుర వాసులునుకలిసిన సఘమనియర్థము.

"పన్ను" అనగా ఈక్రింద (3)వదఫాలో తిండి ధాన్యముపండించు ప్రతిరక్షకుడును ప్రభుత్వసభాధ్యక్షులు నిర్ణయించినధరకు ప్రభుత్వానికిఅట్టిపంటనుండి ఎకరాకు ఇంతవిధిగాఅమ్మవలెనని ఈక్రింద (3) వదఫాలోనిర్దేశించబడిన పరిమాణము అనియర్థము.

(3) గ్రామంలో ప్రతిరక్షకుడును పంటకోత సమయములో గ్రామసమితికి అదితెలిపినచోటను, వేళను ఈక్రిందనిర్ణయించిన లెక్కప్రకారముపన్ను చెల్లించి రసీదుపొందవలెను:—

(అ) మరట్వాడా, కర్ణాటకాలలో వస్తుసేద్యముచేసిన ఎకరాకు 1మణుములు. బియ్యముతో సహా తక్కినతిండిధాన్యముసేద్యము చేసిన ఎకరాకి ఒక మణుము.

(ఆ) తెలంగాణా వస్తుసేద్యము చేసిన ఎకరాకి 2మణుములు బియ్యము ఎకరాకి 1మణుము, తక్కినతిండి ధాన్యాలు సేద్యము చేసిన ఎకరాకి సగంమణుము.

ఏతని ప్రత్యేక సంపర్భాలలో సరఫరాశాఖ డైరెక్టరుజనరల్ గారు వ్రాతలో కారణము లను తెలుపుచు అట్టిపన్నును యివ్వవలసినభారముకు ఎవనికి గాని, ఏవర్గానికి గాని లేకుండ ఆజ్ఞనీయవచ్చును.

(4) గ్రామాధికారులు గ్రామసమితిసలహాతో పంటకోతకుపూర్వము ప్రతిరక్షకుడును తిండిధాన్యాలను ఎన్నిఎకరాలలో పండించెనో, ప్రతివానినుండి ఎంతపన్నును వసూలుచేయవలెనో, మొత్తము ఆ గ్రామముపై ఎంతపన్ను వసూలుచేయజగునో, తెలుపుపట్టీకను సిద్ధపరచవలెను.

(5) (4)వదఫాలో తెల్పిన పట్టీకను సిద్ధపరచినతర్వాత, గ్రామాధికారులు ప్రతికర్షకునికి మొత్తము ఆగ్రామముపన్నులో అతనిభాగమెంతయో తెలుపుచు అట్లు తెలిపే పట్టీక నొకదానిని గ్రామపుచావడిలో అంటించవలెను.

(6) కర్షకుడు సరిపిస్తపన్నులో తనభాగమన్నిచెల్లించినతర్వాత గ్రామాధికారులు వెంటనే కర్షకుడిచ్చిన ఆమొత్తానికి రసీదీయవలెను.

(7) అట్లుపన్నునిచ్చినతర్వాత గ్రామసమితివారు అట్లిచ్చినతిండిధాన్యాలను ఆగ్రామానికి నిర్ణయింపబడిన గోదామునచేర్చి, అక్కడఉండే స్టోర్‌కీపరుకు అప్పగించి, రసీదుపొంది, మొత్తము వసూలుచేసిన ధాన్యమెంతో, (అ) ఇవ్వబడిన ధాన్యమెంతో, (ఆ) ఇవ్వనివారలపేరేమో వారలెంతెంత ఇవ్వవలెనో బహిరంగా తెలియజేయవలెను.

(8) స్టోర్‌కీపర్ ఇచ్చినరసీదును, (4)వ దఫాలో తెలిపినపట్టీకను, (6)వదఫాలో తెలిపినవివరమును తనకుపంపినతర్వాత, తహసీల్దారు వెంటనే వాటినిఆడిట్ చేయించి సదరుపత్రములను పంపించవలెను. గ్రామసమితిసభ్యులనుండి రసీదు పొంది, వెంటనే ధరను చెల్లించుటకు ఏర్పాటుచేయవలెను.

(9) రావదఫాలో తెల్పబడిన గ్రామాధికారులును, గ్రామసమితిసభ్యులును కర్షకులకుయివ్వవలసినధరలను వెంటనే వారివారి భాగముప్రకారము చెల్లించి వారలనుండిరసీదులను పొందుటకు బాధ్యులైయుండగలరు.

(10) పన్ను లెక్కకట్టుటలోగాని, వసూలులోగాని, వసూలైనదానిని గోదాముకు చేర్చుటలోగాని ప్రభుత్వమువారికి నష్టమేమైనా కలిగినను, ధరనుచెల్లించకపోవుటవల్ల కర్షకునికి నష్టమేదైనా కలిగినను, గ్రామసమితిసభ్యులపై ఆసఫియా శిక్షాస్మృతిప్రకారంగాని, అప్పటి అమలులోనుండు మరేశాసనముప్రకారంగాని చర్యగైకొనబడవచ్చును; అంతేగాక నష్టపరిహారార్థము దావా చేయబడగలదు.

(11) అ. కర్షకుడు నిర్ణీతమైనపన్నును చెల్లించనిచో అతనినుండి ఈఆజ్ఞప్రకారము రావలసిన పన్నునిలువకంటె రెట్లకు తక్కువకాకుండ పదిరెట్లవరకు భూమిపన్ను బకాయలవలెనే వసూలు చేయవచ్చును.

(ఆ) తహసీల్దారు చేసిన ఆజ్ఞపై మురాఫా తాలూక్దారువద్ద జరుగవలెను.

(12) ఈఆజ్ఞను ఉల్లంఘించువానిపై 11వ దఫాక్రింద చర్యగైకొనియుండబడనిచో, మూడేండ్లవరకు ఖైదుగాని, జుర్మానాగాని లేదా రెండునుగాని విధించబడవచ్చును. ఎంతధాన్యమునిమిత్తమై ఆజ్ఞోల్లంఘనజరిగెనో అంతధాన్యము ప్రభుత్వమువారికి జప్తుఅగును.

షరా:— ఏగ్రామముగాని, లేక గ్రామంలో ఎక్కువమందిగానికావలెనని ఆజ్ఞనుల్లంఘించినచో ప్రభుత్వమువారు సాముదాయిక జుర్మానాను విధించవచ్చును.

(13) ఈఆజ్ఞయొక్క అవసరములను నెరవేర్చుటకై సరఫరాశాఖడైరెక్టరుజనరలు అప్పుడప్పుడు ఆదేశములను జారీచేయవచ్చును.

హైదరాబాదు ఆంధ్రవిద్యార్థిమహాసభ

2 నవంబరు 1948

మా ఆంధ్రసోదర సోదరీ విద్యార్థులెల్లరు ఈ 15వ నవంబరు 1948 వరకు సభ్యులుగా చేరవలయును. కానిపక్షమున జరుగబోవు మహాసభయందు వారు వోటుహక్కులను పొందజాలరు.

మరియు తీర్మానములను పంపదలచినవారు 20 నవంబరు 1948 లోగా మా కార్యాలయమునకు చేరునట్లుగా పంపవలయును.

గోపాలాచార్యులు
ఆహ్వానసంఘ కార్యదర్శి

హైదరాబాదురక్షణ నియమాలక్రింద "ప్రతాప్‌గిర్జికోఠీ" ఆక్రమణ

హైదరాబాదు రక్షణ నియమాల ననుసరించి హైదరాబాదు (దక్కన్) నగరమందు 'షారాయీ ఉస్మానీ' వీధిలో 'ప్రతాప్‌గిర్జికోఠీ' అను భవనమును ప్రభుత్వమువారు ఖాళీచేసి యిచ్చివేయవలసినదని రాజా ప్రతాపగిర్జిగారికి ఆజ్ఞచేయబడినది. ప్రభుత్వమువారు ఈభవనమును సివిల్ సప్లయిల సెక్రెటేరియట్ కార్యాలయమును దానికిసంబంధించినకార్యాలయమును ఉంచుటకు ప్రభుత్వమువారు వినియోగించెదరనుచున్నారు.

అమెరికా సంయుక్తరాజ్యమందు ఆంధ్రసైంటిస్టు ప్రఖ్యాతి

అమెరికాసంయుక్తరాజ్యములలో అగ్రగణ్యములలో అగ్రగణ్యమైన ఔషధోత్పత్తిసంస్థలో ఒకటైన లెడర్లె కంపెనీవారికి పరిశోధనలశాఖ డైరెక్టరుగా డా॥ ఎల్లాప్రగడ సుబ్బారావుగారు అను ఆంధ్రసైంటిస్టున్నారు. వీరు మదరాసు విద్యాపీఠపు పట్టభద్రులు. వారు పుట్టకోవునుండి పెనిసిల్లిన్ అను ఔషధమును సేనల ప్రాణరక్షణకై తయారుచేయు పరిశోధనల పరిశోధనలను నడిపించుచున్నారు. వారు ఇటీవల పత్రికల ప్రతినిధులడిగిన ప్రశ్నలకుసమాధానమిచ్చుచు తాము ప్రస్తుతమునడిపించుచున్న పరిశోధనరసాయనశాస్త్రమందు పూర్తిగాక్రొత్తరకపు పరిశోధనయనిరి. ఈ పరిశోధనకై తాము ప్రత్యేకముగ తర్ఫీదు పొందినవారిని జేర్చుకొనియున్నామనిరి. ఆపరిశోధనాగారములను విద్యాపీఠములపద్ధతులననుసరించి నడిపించుచున్నామనిరి. ఇపుడు 100పరిశోధనాగారములలో 210మంది పనిచేయుచున్నారు. వారలందరును డిగ్రీలుగలవారలు. రసాయనశాస్త్రమందు గొప్పగా చదివినవారలనియు చెప్పిరి. ఆపనిచేయువారలలో ఒకరు సైనియుండుట, అతను రసాయనపదార్థసమ్మేళనవిషయములలో అభ్యాసనికవిషయములను నేర్చుకొనుచు ఒకశాఖనుండి మరొక శాఖకు పోవుచున్నారు.

పెనిసిల్లిన్ అనునది ఇదివరకు సామాన్యచికిత్సలకు లొంగని అనేకములైన మానవుల అంటువ్యాధులను అద్భుతముగా కుదిర్చినదనిరి.

—యు- యస్- ఎ- డబ్ల్యు

వ్యవసాయపు లెక్కల పరిగణన

ము. ఘ, వ నిజాంప్రభుత్వపు పరిగణనశాఖ (ఎ దాదెషుమారి)వారు ఇపుడు వ్యవసాయపు లెక్కలను జమచేయుచున్నారు. మొత్తము 2100 గ్రామాలలో సుమారు 100 పైరుల లెక్కలను జమచేయుట ఇపుడు జరుగుచున్నది.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B.A., B.L.